నేటి
# ప్రభాత సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784



**రిపోర్టర్లు కావలెను**

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నేటి ప్రభాత సూర్య తెలుగు దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రిపోర్టర్లు కావలెను.

**అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం.**

మరిన్ని వివరాలకు సంప్రదించగలరు.

9100900918
9100900931



ప్రచురణ : హైదరాబాద్ | ఎడిటర్ : పోలగోని రాజేశ్ | శుక్రవారం | 11 - 07 - 2025 | సంపుటి : 1 | సంచిక : 39 | పేజీలు : 8 | వెల : 4/-


# రిజర్వేషన్లు తేల్చాకే.. లోకల్ బాడీ ఎలక్షన్స్



- రాష్ట్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం
- త్వరలో ఆర్డినెన్స్ జారీ
- తెలంగాణ క్యాబినెట్ ఆమోదం
- ఇక, రెండు వారాలకు ఒకసారి క్యాబినెట్ భేటీ




**(నేటి ప్రభాత సూర్య -పొలిటికల్ బ్యూరో)**

తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఆర్డినెన్స్ జారీకి కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ విషయాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. కాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంత్రివర్గ సమావేశం నిర్వహించారు. ఈ మీటింగ్ లో పలు కీలక అంశాలపై చర్చించడంతో పాటు, పంచాయతీ రాజ్ చట్టంలో సవరణకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు కేబినెట్ భేటీ ముగిసిన అనంతరం సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరితో కలిసి పొంగులేటి మీడియాతో మాట్లాడారు. మంత్రివర్గ భేటిలో తీసుకున్న పలు నిర్ణయాలను ఆయన వెల్లడించారు. రిజర్వేషన్లు అమలు చేశాకే స్థానిక ఎన్నికలకు వెళ్తామని స్పష్టం చేశారు. ఇవాళ్టితో కలిపి 19 క్యాబినెట్ భేటీలు నిర్వహించామని.. ఇప్పటి వరకు జరిగిన భేటీల్లో 321 అంశాలను మంత్రివర్గం ఆమోదించిందని వివరించారు. అంతే కాకుండా గత మంత్రివర్గ సమావేశాల్లో ఆమోదించిన అంశాల అమలుపై సమీక్ష నిర్వహించామన్నారు. ప్రతిష్ఠాత్మక అమిటీ, సెంటినరీ రిహాబిలిటేషన్ విద్యాసంస్థలకు యూనివర్సిటీ హోదా ఇచ్చేందుకు ఆమోదం తెలిపామని మంత్రి తెలిపారు. ఈ వర్సిటీల్లో రాష్ట్ర విద్యార్థులకు 50 శాతం సీట్లు కేటాయిస్తామన్నారు. దేశానికే ఆదర్శంగా రాష్ట్రంలో కులగణను విజయవంతంగా పూర్తిచేశాం అని పొంగులేటి చెప్పారు. అనంతరం పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 17వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చేందుకు జాబ్ క్యాలెండర్ సిద్ధంగా ఉందన్నారు. మార్చిలోపు లక్ష ఉద్యోగాలు ఇచ్చేందుకు మంత్రివర్గంలో నిర్ణయించామని తెలిపారు. మరోవైపు తెలంగాణ హైకోర్టు ఆదేశాల మేరకు సెప్టెంబర్ 30 లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సిన

మిగతా 2వ పేజీలో..



# చెయ్యి తడిపితే చాలు...



- రాంగ్ రూట్ అయినా రైట్ రూటే..?
- విమర్శలు వస్తున్నా పట్టించుకోని అధికారులు
- కొత్తపేట అష్టలక్ష్మి కాలనీలో భారీ భవన నిర్మాణం
- అనుమతులు లేకుండానే కొనసాగుతున్న నిర్మాణం
- 60 ఫీట్ల రోడ్డు మాస్టర్ ప్లాన్లో నున్న స్థలంలో ఆ కట్టడం
- అయినా పట్టించుకోని అధికారులు
- సొంత సంపాదన కోసం ప్రభుత్వ ఆదాయానికి గండి
- ఇప్పటికైనా అధికారుల తీరు మారేనా..,?

3 లో..



ఆపరేషన్ కగార్‌పై మాట్లాడితే

## అర్బన్ నక్సల్ అన్నారు

- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆవేదన

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**

ఆపరేషన్ కగార్‌పై రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడిన వెంటనే తనపై అర్బన్ నక్సలైట్, దేశద్రోహి ముద్ర వేశారని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్‌గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం సీపీఐ మఖ్దూమ్ కార్యాలయ పునఃప్రారంభ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మహేశ్ గౌడ్ మాట్లాడుతూ, మఖ్దూమ్ తెలుగు నేలపై జన్మించిన

మిగతా 2వ పేజీలో..



## ఢిల్లీ సహా ఉత్తరాదిలో స్వల్ప భూ ప్రకంపనలు

- హర్యానాలోని జజ్జర్ కేంద్రంగా భూకంపం
- రిక్టర్ స్కేలుపై తీవ్రత 4.4 గా ఉన్నట్లు గుర్తింపు

2 లో..

# రైల్వేలపై కేంద్రం కీలక నిర్ణయం

- 2027 నాటికి దేశంలో బుల్లెట్ రైలు ప్రారంభం
- వచ్చే ఐదేళ్లలో పట్టాలెక్కనున్న వెయ్యి కొత్త రైళ్ళు
- కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి



**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :**

రైల్వేలపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే ఐదేళ్లలో కొత్తగా వెయ్యి రైళ్లను పట్టాలు ఎక్కించాలని భారతీయ రైల్వే నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ గురువారం న్యూఢిల్లీలో వెల్లడించారు. రానున్న ఐదేళ్లలో ఈ కొత్త రైల్వే సర్వీసులు ప్రారంభిస్తామని అన్నారు. 2027 నాటికి దేశంలో బుల్లెట్ రైలు ప్రారంభించడమే భారతీయ రైల్వే లక్ష్యంగా పెట్టుకుందని వివరించారు. రైల్వే ఎగుమతులు ద్వారా ప్రపంచంలోనే భారత్ కీలక పాత్ర పోషించనుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇక రైల్వే ద్వారా సరుకు రవాణాలో ఇది దేశానికే వెన్నుముకగా నిలవనుందన్నారు. గత 11 ఏళ్లలో దేశవ్యాప్తంగా 35 వేల కిలోమీటర్ల మేర కొత్త రైల్వే ట్రాక్‌ను నిర్మించామని వివరించారు. ఇది జర్మనీ దేశంలోని మొత్తం రైల్వే ట్రాక్‌తో సమానమని సోదాహరణగా చెప్పారు. ఒక్క ఏడాదిలోనే 5,300 కిలోమీటర్ల మేర ట్రాక్‌ను భారతీయ రైల్వే నిర్మించిందని చెప్పారు.ఏడాదిలో 30 వేల వ్యాగిన్లు, 15వందల లోకోమోటివ్ లను భారతీయ రైల్వే తయారు చేస్తుందని పేర్కొన్నారు. ఇది ఉత్తర అమెరికా, యూరప్ తయారు చేస్తున్న రైల్వే వ్యాగిన్ల కంటే అధికమన్నారు. మరోవైపు భారతీయ రైల్వేలో పెట్టబడులు రూ. 2 వేల కోట్ల నుంచి రూ. 2.25 లక్షల కోట్లు ఏగబాకాయని చెప్పారు. అందులో రూ. 20 వేల కోట్లు.. పీపీపీ ద్వారా అదనంగా వచ్చాయని ఆయన వివరించారు. జపాన్

మిగతా 2వ పేజీలో..

# మరోసారి బీఆర్ఎస్‌కు సెంటిమెంట్ అస్త్రం

**(నేటి ప్రభాత సూర్య -పొలిటికల్ బ్యూరో)**

- అందించిన ఏపీ బీజేపీ అధ్యక్షుడు
- మోడీని ట్వీట్ చేస్తూ కేటీఆర్ సవాల్
- తెలంగాణ బిజెపి నేతలకు సంకట స్థితి





తెలంగాణ రాష్ట్రంలోని బీఆర్ఎస్ పార్టీకి తాజాగా మరోసారి సెంటిమెంట్ అస్త్రం కలిసి వచ్చేలా కనిపిస్తోంది. ఏపీ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు చేసిన పని కాస్త ఇప్పుడు బిఆర్ఎస్‌కు సువర్ణ అవకాశంగా మారబోతుంది. తాజాగా ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంత్రి నారా లోకేష్‌కు బహూకరించిన చిత్రపటం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశమవుతోంది. సోషల్ మీడియా వేదికగా ఏపీ బీజేపీ చీఫ్ చేసిన పనిపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పీవీఎన్.మాధవ్ ఏపీ బీజేపీ చీఫ్‌గా కొత్తగా నియమితులయ్యారు బుధవారం బాధ్యతలు స్వీకరించిన ఆయన.. ఉండవల్లిలోని మంత్రి నారా లోకేష్ నివాసంలో లోకేష్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా భారతదేశ చిత్రపటాన్ని మాధవ్ నారా లోకేష్‌కు అందజేశారు. భారతదేశ సాంస్కృతిక వైభవం పేరుతో ఉన్న చిత్రపటాన్ని ఏపీ బీజేపీ చీఫ్ మాధవ్.. నారా లోకేష్‌కు అందజేశారు. అయితే ఈ చిత్రపటంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను వేర్వేరుగా కాకుండా.. కలిపి ఆంధ్రప్రదేశ్‌గా చూపించడంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ట్వీట్ చేశారు. ఏపీ బీజేపీ చీఫ్ చేసిన పనికి భారతీయ జనతా పార్టీ అధిష్టానం తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. "సాంస్కృతిక


మిగతా 2వ పేజీలో..

# అసెంబ్లీ సమావేశాల్లో మీడియాదే కీలకపాత్ర

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**

- ఉభయ సభలు సజావుగా సాగడానికి సహకరించాలి
- మీడియా సలహా కమిటీ తొలి భేటీలో స్పీకర్ ప్రసాద్ కుమార్

తెలంగాణ ఉభయ సభలు సజావుగా జరగడానికి అందరూ సహకరించాలని, ముఖ్యంగా మీడియా ప్రతినిధులు ఇందులో కీలక పాత్ర పోషించాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. తెలంగాణ లేజిస్లేటివ్ మీడియా అడ్వైజరీ నూతన కమిటీ మొదటి సమావేశం గురువారం శాసనసభ భవనంలోని కమిటీ హాల్‌లో జరిగింది. ఈ సమావేశంలో శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, లేజిస్లేటివ్ సెక్రటరీ డా.వి.నరసింహా చార్యులు, కమిటీ చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కో చైర్మన్ పరిపూర్ణాచారి,కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ముందుగా కమిటీ- చైర్మన్, కో చైర్మన్ కమిటీ సభ్యులకు స్పీకర్, చైర్మన్, మంత్రి, సెక్రటరీలు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... తెలంగాణ లేజిస్లేటివ్ మీడియా అడ్వైజరీ



నూతన కమిటీ- చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస రెడ్డి , కో చైర్మన్ పరిపూర్ణాచారి మరియు సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాస్వామ్యంలో కీలకమైన శాసనసభ, మండలి గౌరవం,

మిగతా 2వ పేజీలో..

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు

- ఇది మా తొలి విజయం
- తెలంగాణ జాగృతి విజయం
- నాయకురాలు ఎమ్మెల్సీ కవిత

**(నేటి ప్రభాత సూర్య-పొలిటికల్ బ్యూరో)**



స్థానిక సంస్థలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర కేబినేట్ నిర్ణయం తీసుకొన్న విషయం తెలిసిందే. ఈ రిజర్వేషన్ల కోసం తెలంగాణ సర్కార్ ఆర్డినెన్స్ తేనున్న విషయం కూడా తెలిసిందే. ఈ నేపథ్యంలో కేబినెట్ సమావేశంలో స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే ప్రతిపాదనలకు ఆమోదం తెలపడం తెలంగాణ జాగృతి, యూపీఎఫ్, బీసీ సమాజం సాధించిన విజయం అని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. ఇది తెలంగాణ జాగృతి మరో విజయంగా ఆమె అభివర్ణించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్‌తో సాగించిన ఉద్యమాలకు రేవంత్ సర్కారు దిగొచ్చిందని కవిత అన్నారు. స్థానిక

మిగతా 2వ పేజీలో..



# నిలకడగా కేసీఆర్ ఆరోగ్యం..

**'యశోద' నుంచి ఇంటికి**

(నేటి ప్రభాత సూర్య-జనరల్ బ్యూరో)

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ యశోద ఆస్పత్రిలో వైద్య పరీక్షలు చేయించుకుని, ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉండటంతో హైదరాబాద్‌లోని తన నివాసానికి చేరుకున్నారు. గతంలో ఆస్పత్రిలో చేరిన ఆయన, వైద్యుల సూచన మేరకు మరోసారి పరీక్షల కోసం వచ్చారు. హరీష్ రావు, కేటీఆర్‌లు ఆయన వెంట ఉన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కమిషన్ విచారణకు హాజరైన తర్వాత ఆయన అస్వస్థతకు గురయ్యారు. ఆ తర్వాత హై బ్లడ్ షుగర్‌తో ఆస్ర్పతిలో చేరిన కేసీఆర్.. మళ్లీ ఇవాళ టెస్టులకు వచ్చి ఇంటికి వెళ్లారు. వారం రోజుల కిందటే ఆస్పత్రిలో చేరి డిశ్చార్జ్ అయిన కేసీఆర్.. ఇవాళ ఉదయం మరోసారి యశోద ఆస్పత్రికి వచ్చారు. వైద్యుల సూచన మేరకు ఇవాళ ఆస్పత్రికి వచ్చిన కేసీఆర్‌కు మరికొన్ని వైద్య పరీక్షలు నిర్వహించారు. కేసీఆర్ వెంట హరీశ్ రావు, కేటీఆర్‌లు మాత్రమే వచ్చారు. తొలుత వైద్య పరీక్షల అనంతరం ఎర్రవెల్లిలోని తన ఫామ్‌హౌస్‌కు వెళ్తారని అనుకున్నా.. మళ్లీ నందినగర్‌లోని తన నివాసంలోనే విశ్రాంతి తీసుకోనున్నారు. ఇటీవల తరచూ అనారోగ్యానికి గురవుతున్న కేసీఆర్.. వారం రోజుల కిందట తీవ్ర జ్వరంతో సోమాజిగూడలోని యశోద ఆస్పత్రిలో చేరిన ఆయనకు డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించారు. హై బ్లడ్ షుగర్‌తో పాటు సోడియం స్థాయిలు భారీగా పడిపోయాయని వైద్యులు నిర్ధారించారు. దాంతో డయాబెటీస్ కంట్రోల్ చేయడమే కాకుండా ఆయన శరీరంలోని సోడియం స్థాయిలను బ్యాలెన్స్ చేసేందుకు వైద్యులు కొన్ని రోజులు అబ్జర్వేషన్‌లో ఉంచారు. గతంలో తుంటి గాయం అయినప్పటి నుంచి కేసీఆర్ ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటూనే ఉన్నారు.

# ఢిల్లీ సహా ఉత్తరాదిలో స్వల్ప భూ ప్రకంపనలు

- హర్యానాలోని జజ్జర్ కేంద్రంగా భూకంపం
- రిక్టర్ స్కేలుపై తీవ్రత 4.4 గా ఉన్నట్లు గుర్తింపు


న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :

దేశ రాజధాని ఢిల్లీతో పాటు ఉత్తరాదిలో పలు ప్రాంతాల్లో స్వల్ప భూకంపం వచ్చింది. గురువారం ఉదయం 9.04 గంటలకు ఢిల్లీ-ఎన్‌సీఆర్‌తోపాటు దాని సరిహద్దుల్లో ఉన్న రాష్ట్రాల్లో భూమి కంపించింది. దీని తీవ్రత 4.4 గా ఉన్నదని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మాలజీ వెల్లడించింది. భూకంప కేంద్రం హర్యానాలోని జజ్జర్‌లో ఉన్నదని తెలిపింది. భూమి అంతర్భాగంలో 10 కిలోమీటర్లలోతులో ప్రకంపనలు సంభవించాయని పేర్కొంది. భూకంపంతో భయందోళనలకు గురైన ప్రజలు రోడ్లపైకి పరుగులు తీశారు. ఢిల్లీ రాజధాని పరిధిలోని నోయిడా, గజియాబాద్‌తోపాటు- హర్యానా, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్‌లో కూడా భూమి కంపించిందని అధికారులు వెల్లడించారు. ఇలా ఉత్తర భారత వాసులను భూకంపం వణికించింది. దేశ రాజధాని దిల్లీ, ఎన్‌సీఆర్ సహా పలు ప్రాంతాల్లో గురువారం ఉదయం భూప్రకంపనలు సంభవించాయి. కొన్ని సెకన్ల పాటు భూమి కంపించడంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. హరియాణాలోని ఝజ్జర్‌కు ఈశాన్యాన 3 కిలోమీటర్ల దూరంలో 10 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రం ఉన్నట్లు- జాతీయ భూకంప కేంద్రం వెల్లడించింది. ఈ ప్రాంతం పశ్చిమ దిల్లీకి కేవలం 51 కిలోమీటర్ల దూరంలోనే ఉంటుంది. దీంతో దేశ రాజధానిలో ప్రకంపనలు భారీగానే చోటుచేసుకున్నాయి. రాజస్థాన్, ఉత్తర్‌ప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లోనూ భూమి కంపించింది. గతంతో పోలిస్తే ఈసారి ప్రకంపనల తీవ్రత కాస్త ఎక్కువగానే ఉన్నట్లు- తెలుస్తోంది.

# ఒకే సినిమాగా బాహుబలి విడుదల

**అక్టోబర్ 31న విడుదలకు నిర్ణయం**

హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :



బాహుబలి సినిమాతో తెలుగు ఇండస్ట్రీని హాలీవుడ్ రేంజ్ కు తీసుకెళ్లిన దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి.. ఈ మూవీ అభిమానులకు సర్ ప్రైజ్ ప్రకటించారు. అద్భుతమైన విజువల్స్, పోరాట సన్నివేశాలు, భావోద్వేగాలతో సరికొత్త ప్రపంచాన్ని సృష్టించిన 'బాహుబలి' విడుదలై 10 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా రాజమౌళి సోషల్ మీడియా వేదికగా ఈ మూవీ జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ.. రెండు భాగాలను కలిపి ఒకే మూవీగా తీసుకురాబోతున్నట్లు వెల్లడించారు. 'బాహుబలి: ది ఎపిక్' -టైటిల్ తో ఈ మూవీని అక్టోబర్ 31న తెలుగు, తమిళ్, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు- ప్రకటించారు. యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా, దగ్గుబాటి రానా,. అనుష్క శెట్టి, తమన్నా హీరోయిన్లుగా.. రమ్య కృష్ణ, నాజర్, సత్యరాజ్ తదితరులు ప్రధాన పాత్రల్లో నటించిన ఈమూవీ తొలి భాగం 'బాహుబలి: ది బిగినింగ్' జూలై 10, 2015న విడుదలైంది. రెండో భాగం 'బాహుబలి 2: ది కన్‌క్లూజన్' 2017లో విడుదలైంది. భారతీయ సినీ చరిత్రలోనే తొలిసారి రూ.వెయ్యి కోట్లు వసూల్ చేసిన చిత్రంగా ఈ మూవీ చరిత్ర సృష్టించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు రెండు భాగాలు.. ఒకే సినిమాగా వస్తున్న 'బాహుబలి: ది ఎపిక్'ను చూసేందుకు ఎదురుచూస్తున్నట్లు- మూవీ లవర్స్, అభిమానులు సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు.

# కల్తీ కల్లు ఘటనపై టిఆర్ఎస్... బిజెపి ఆగ్రహం

- మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారం ఇవ్వాలి-కేటీఆర్
- మృతుల కుటుంబాలకు రూ. 10 లక్షలు, బాధితులకు రూ. లక్ష ఇవ్వాలి-బిజెపి

(నేటి ప్రభాత సూర్య -పొలిటికల్ బ్యూరో)

హైదరాబాద్‌లో కల్తీ కల్లు తాగి ఆరుగురు మృతి చెందడం పట్ల బీఆర్ఎస్.. బిజెపి పార్టీలో ఆగ్రహం వ్యక్తం చేశాయి. మృతుల కుటుంబాలకు రూ. 20 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ ఘటనపై బీజేపీ కూడా స్పందించి, మృతుల కుటుంబాలకు రూ. 10 లక్షల పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరింది. ఎక్సైజ్ అధికారులు కేసు దర్యాప్తు చేస్తున్నారు, ఇప్పటికే ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు.

కల్తీ కల్లు తాగి ఇంత మంది చనిపోతే ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణం అంటూ కేటీఆర్ మండిపడ్డారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో ప్రజలకు



చెప్పాలంటూ డిమాండ్ చేశారు. కాయకష్టం చేసే కష్ట జీవులు కల్తీ కల్లు బారిన పడకుండా జాగ్రత్త పడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన గుర్తు చేశారు.

మరోవైపు కూకట్‌పల్లి కల్తీ కల్లు కేసులో ఎక్సైజ్ అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు. పలు కల్లు దుకాణాల నుంచి శాంపిల్స్ సేకరించిన అధికారులు వాటిని ల్యాబ్‌కి పంపారు. ల్యాబ్‌లో పరీక్షించగా.. కాంపౌండ్‌లో సేకరించిన కల్లులో కెమికల్స్ ఉన్నట్లు గుర్తించారు. కెమికల్స్ కలిపిన కల్లు వల్లే బాధితులు అస్వస్థతకు గురయ్యారని ఎక్సైజ్ అధికారులు ధృవీకరించారు. ఇప్పటికే ఈ కేసులో ఏడుగురిని ఎక్సైజ్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు.

తెలంగాణ వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఈ ఘటనపై స్పందించారు. కల్తీ కల్లు ఘటనలో నిమ్స్‌లో 31 మంది, గాంధీ ఆస్పత్రిలో ఆరుగురు చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఏడుగురు మొత్తం 44 మందికి మెరుగైన చికిత్స అందిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఈ ఘటనలో ఆరుగురు చనిపోయారని ప్రతిపక్షాలు చెబుతుంటే.. ప్రభుత్వం మాత్రం నలుగురే ప్రాణాలు కోల్పోయినట్లు చెబుతోంది. కల్తీ కల్లు ఘటనపై బీఆర్ఎస్‌తో పాటు బీజేపీ కూడా స్పందించింది. మృతుల కుటుంబాలకు రూ. 10 లక్షలు, బాధితులకు రూ. లక్ష చొప్పున పరిహారం ఇవ్వాలంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కల్తీ కల్లులో సైకో ట్రాఫిక్ సబ్ స్టన్స్ కలిపినట్లు స్పష్టంగా తెలుస్తోందని, ఎక్సైజ్ శాఖ కల్లు కాంపౌండ్ వారితో కుమ్మక్కైందంటూ ఆయన ఆరోపించారు.

# మీడియాదే కీలకపాత్ర

మొదటిపేజీ తరువాయి..

ప్రాధాన్యతలను కాపాడుతూ మీడియా సలహా మండలి ద్వారా మీ వంతుగా సేవలను అందించడం మంచి అవకాశం అని చెప్పారు. సీనియర్ జర్నలిస్టులుగా మీరు ఎంతో అనుభవం ఉన్నవారని, ఉభయ సభలు సజావుగా జరగడానికి తమ వంతు సహకారాన్ని ఎల్లప్పుడూ అందించాలని కోరారు. మనందరం కలిసి శాసనసభ, శాసనమండలి సమావేశాలు సజావుగా జరిగి, అర్ధవంతమైన చర్చల జరిగే విదంగా చేయడం ద్వారా రాష్ట్ర ప్రజలకు మంచి జరగాలని అందరి ఉద్యేశం అని వ్యాఖ్యానించారు. శాసనసభ సమావేశాల సమయంలోనే కాదు, ఇతర సమయాలలో కూడా శాసనసభ కు సంబంధించిన వార్తలకు తగు ప్రాధాన్యత ఇవ్వాలని మీడియాకు విజ్ఞప్తి చేశారు. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.. శాసనసభ ,శాసనమండలి సమావేశాలు సజావుగా నడవాలి అంటే మీడియా పాత్రనే కీలకమని తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీ- సభను హుందాగా నడవడానికి అన్ని విధాలుగా సహకారం అందించాలని, రానున్న



రోజుల్లో శాసన సభ,శాసన మండలి ఒకే భవనంలోకి రాబోతున్నాయి కావున కొన్ని చేంజెస్ కూడా చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మీడియా కమిటీ- సభ్యులకు ఎలాంటి సహాయం కావాలన్న అన్ని వేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ... శాసనసభ, శాసన మండలి వ్యవహారాలలో మీడియాకు బాధ్యతను కల్పించడానికి, మరింత పాత్రను పోషించడానికే మీడియా అడ్వైజరీ కమిటీని నియమించినట్లు తెలిపారు. ఉభయ సభల నిర్వాహణలో అందరి సహకారాన్ని కోరారు. సమావేశాల సందర్భంగా మీడియా ప్రతినిధులకు అవసరమైన సౌకర్యాలు, వసతులపై ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా సమావేశాల సందర్భంగా జారీ చేసే పాస్ ల విషయంలో కమిటీ సలహాలు, సూచనలను పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని, మంచి వాతావరణంలో సమావేశాలు జరిగే విధంగా అందరం కలిసి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. కమిటీ- చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... సమావేశాల సందర్భంగా కవరేజ్ చేసే మీడియా ప్రతినిధులందరికి పాస్ లు అందే విధంగా సూచనలను అందిస్తామని స్పష్టం చేశారు. మీడియా ప్రతినిధులకు అవసరమయ్యే సౌకర్యాలపై అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని సూచనలను చేస్తామని తెలిపారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు

మొదటిపేజీ తరువాయి..

సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే ప్రతిపాదనలకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలపడంపై ఎమ్మెల్సీ కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్ తో సాగించిన ఉద్యమాలకు రేవంత్ సర్కారు దిగొచ్చిందని కవిత అన్నారు. 42 శాతం స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు ఇవ్వకుండా ఎన్నికలకు పోతే ఊరుకునేది లేదని తాము ఇప్పటికే ప్రకటించినట్లు ఎమ్మెల్సీ కవిత గుర్తు చేశారు. తెలంగాణ జాగృతి.. ఇదే డిమాండ్ తో జూలై 17న రైలు రోకో ప్రకటించిదని కవిత తెలిపారు.

తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో పలు రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి బీసీలకు జనాభా దామాషాకు అనుగుణంగా రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశామని ఎమ్మెల్సీ కవిత అన్నారు. తెలంగాణ జాగృతితో కలిసి బీసీ సంఘాల నేతలు, మేధావులు గళమెత్తారని ఆమె చెప్పుకొచ్చారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లకూడదని దిల్లీలో సైతం డిమాండ్ వినిపించినట్లు కవిత పేర్కొన్నారు. 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాతే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించేలా రేవంత్ రెడ్డి సర్కారుకు ఆదేశాలు ఇవ్వాలని రాహుల్ గాంధీని సైతం డిమాండ్ చేశామని ఎమ్మెల్సీ కవిత గుర్తుచేశారు.

ఇందిరా పార్కు వేదికగా నిర్వహించిన ధర్నాలో, అసెంబ్లీ ప్రత్యేక సమావేశాల సందర్భంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఎమ్మెల్సీ కవిత ఇప్పటికే డిమాండ్ చేశారు. కౌన్సిల్ ప్రత్యేక సమావేశాల్లో సైతం తన బాణీని బలంగా వినిపించి కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను తిప్పి కొట్టినట్లు కవిత తెలిపారు. ఈ రోజు జరిగిన కేబినెట్ సమావేశంలో స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే ప్రతిపాదనలకు ఆమోదం తెలపడం తెలంగాణ జాగృతి, యూపీఎఫ్, బీసీ సమాజం సాధించిన విజయం అని ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు.

స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన డెడికేటెడ్ కమిషన్ కు తెలంగాణ జాగృతి తరఫున నివేదిక అందజేశారు ఎమ్మెల్సీ కవిత. బీసీ సంఘాల నాయకులు.. ప్రభుత్వం చేపట్టిన కులగణలో పాల్గొని తన వివరాలు అందజేశారు.

# సికింద్రాబాద్ బోనాల జాతర

**రెండ్రోజుల పాటు వైన్స్ మూసివేత**

హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :

సికింద్రాబాద్ ఉజ్జయిని బోనాలను పురస్కరించుకని రెండు రోజుల పాటు- వైన్ షాపులు బంద్ చేస్తున్నట్లు పోలీస్ శాఖ వెల్లడించింది. హైదరాబాద్ మహానగరంలోని సికింద్రాబాద్‌లో బోనాల సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు- వివరించింది. ఈ మేరకు హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. జులై 13వ తేదీ ఉదయం 6:00 నుండి 15వ తేదీ ఉదయం 6:00 గంటల వరకు సెంట్రల్, ఈస్ట్, వెస్ట్ హైదరాబాద్ పరిధిలోని వైన్స్ షాపులు, బార్లు బంద్ ఉంటాయని జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. సికింద్రాబాద్‌లోని ఉజ్జయినీ మహంకాళి జాతర (బోనాలు) సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపారు. సెంట్రల్ జోన్ పరిధిలో గాంధీ నగర్ డివిజన్.. అలాగే ఈస్ట్ జోన్ పరిధిలో చిలకలగూడ డివిజన్‌లోని చిలకలగూడ, లాలాగూడ, వారాసిగూడ.. అదే విధంగా నార్త్ జోన్ పరిధిలో బేగంపేట డివిజన్, గోపాలపురం డివిజన్ పరిధిలో గోపాలపురం, తుకారాం గేట్, మారేడుపల్లితోపాటు- మహంకాళి డివిజన్ అంటే.. మహంకాళి, రామ్‌గోపాల్‌పేట, మోండా మార్కెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మద్యం షాపులన్నీ మూసి ఉంటాయని ఆ ఉత్తర్వుల్లో వివరించారు. ఆషాఢ మాసం ప్రారంభమైంది. తెలంగాణలో బోనాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు. బోనాలు నేపథ్యంలో ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టింది. నగరంలోని ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పోలీసులు భద్రతా ఏర్పాట్లు- చేశారు.

# ఢిల్లీకి చేరిన కర్నాటకం

**తానే ఐదేళ్లు సిఎంగా ఉంటానని సిద్దూ ప్రకటన**

న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :

కర్నాటకం ఢిల్లీకి చేరింది. ఢిల్లీలో సిఎం మార్పుపై ఊహాగానాలు చెలరేగాయి. ఈ క్రమంలో సీఎంగా ఐదేళ్ల పాటు- తానే కొనసాగుతానని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తేల్చి చెప్పారు. కర్నాటకలో నాయకత్వ మార్పుపై వస్తున్న ఊహాగాహానాలను కొట్టిపారేశారు. ప్రస్తుతానికి కర్నాటక సీఎం కుర్చీ ఖాళీ లేదన్నారు. డీకే శివకుమార్‌ను ముఖ్య మంత్రిని చేయడం కోసం తనను కాంగ్రెస్ హైకమాండ్ రాజీనామా చేయమన్నట్లు జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని చెప్పారు. నాయకత్వం రొటేషన్‌పై పార్టీ హైకమాండ్ టైంలైన్ లేదా సూచనలు ఏవీ చేయలేదని సిద్ధరామయ్య వెల్లడించారు. తాను రాహుల్‌గాంధీ అపాయింట్‌మెంట్ కోరారని, అయితే ఇప్పటివరకూ దానిపై ఎలాంటి కన్ఫర్మేషన్ లేదని ఆయన తెలిపారు.

# రిజర్వేషన్లు తేల్చాకే.. లోకల్ బాడీ ఎలక్షన్స్

మొదటిపేజీ తరువాయి..

అవసరం ఉంది. ఈ నేపథ్యంలో త్వరితగతిన రిజర్వేషన్ల ప్రక్రియను పూర్తి చేసి, నిబంధనల మేరకు ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వ యంత్రాంగం సిద్ధమవుతోంది. కాగా, ఇంతకు ముందు నిర్వహించిన సమావేశంలో ప్రతి 3 నెలలకు ఒకసారి మంత్రివర్గ భేటీ 'స్టేటస్ రిపోర్ట్ మీటింగ్'గా నిర్వహించాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. ఇక, తాజా సమావేశంలో మేడిగడ్డ బ్యారేజీల రిపేర్లకు సంబంధించి ఎన్డీఎస్ఏ, విజిలెన్స్ నివేదికలపై కూడా చర్చించారు. అలాగే, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ సవరణ చట్టం, రేషన్ కార్డుల జారీ, గోశాలల నిర్మాణం, మహిళల కోసం మరిన్ని కార్యక్రమాలు సహా పలు అంశాలు కూడా భేటీలో చర్చకు వచ్చాయి.. స్థానిక సంస్థల ఎన్నికలను సెప్టెంబరు 30లోగా పూర్తిచేయాలని హైకోర్టు గత నెలలో ఆదేశించిన విషయం తెలిసిందే. అయితే, బీసీలకు 42 శాతం కోటా అంశం కీలకంగా మారడంతో ఆర్డినెన్స్‌ను ఆమోదించారు. క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ పథకాలను చేరువ చేయడం, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడంలో స్థానిక స్వపరిపాలన సంస్థలు అత్యంత కీలకంగా ఉంటాయి. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తోన్న పథకాలు ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాలంటే స్థానిక ఎన్నికలు పూర్తిచేయాల్సిందేననే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# మరోసారి బీఆర్ఎస్‌కు సెంటిమెంట్ అస్త్రం

మొదటిపేజీ తరువాయి..

గుర్తింపు, చరిత్రలో సరైన స్థానం, భౌగో ళిక గుర్తింపు కోసం తెలంగాణ ప్రజా నీకం కొన్ని తరాలు పోరాటం చేసింది. కానీ ఈరోజు, మీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ చీఫ్ మాధవ్ గారు, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మ్యాప్‌ను బహుమతిగా ఇచ్చి, తెలంగాణ ఉనికిని విస్మరించారు. దీని ద్వారా మా పోరాటాన్ని తక్కువ చేశారు. ఇది ఎంతమాత్రమూ ఆమోదయోగ్యం కాదు. తెలంగాణ ప్రజలకు, తెలంగాణ రాష్ట్రానికి, తెలంగాణ పోరాటానికి, అమ రవీరుల త్యాగాలు, చరిత్ర పట్ల స్పష్టమైన నిర్లక్ష్యంగా కనిపిస్తోంది. మా చరిత్రను తుడిచేస్తే, ఇక మేం ఏమిటి?" అంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కేటీఆర్ ట్వీట్ చేశారు. ఈ ఘటన బీజేపీ పార్టీ ప్రణాళికను తెలియజేస్తోందా లేదా రాజకీయ ఎజెండాను ప్రతిబింబిస్తుందో స్పష్టం చేయాలని ప్రధానమంత్రి మోదీని కేటీఆర్ కోరారు. తెలంగాణ అస్థిత్వాన్ని, తెలంగాణ భౌగోళిక గుర్తింపును గుర్తించకపోవటం బీజేపీ విధానమా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఒకవేళ ఇదే కనుక పొరబాటున జరిగి ఉంటే.. తెలంగాణ ప్రజలను అపహాస్యం చేసినందుకు బీజేపీ అధిష్టానం తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలంటూ కేటీఆర్ ట్వీట్ ద్వారా డిమాండ్ చేశారు. మరోవైపు సోషల్ మీడియాలోనూ ఈ ఫోటో వైరల్ అవుతోంది.

# రైల్వేలపై కేంద్రం కీలక నిర్ణయం

మొదటిపేజీ తరువాయి..

సహకారంతో బుల్లెట్ రైలు తయారు చేస్తున్నామన్నారు. ఇది 2026 నాటికి పూర్తవుతుందని భావిస్తున్నామని తెలిపారు. 2027లో దీనిని ప్రారంభిస్తామన్నారు. ఇక ఏడాదిలో రైళ్లు పట్టాలు తప్పిన ఘటనలు 170 నుంచి 30కి తగ్గాయన్నారు. మొత్తంగా పరిశీలిస్తే.. రైలు ప్రమాదాలు 80 శాతం మేర తగ్గాయని వివరించారు. ట్రాకులు అప్ గ్రేడ్ చేయడం.. పాయింట్స్, సిగ్నలింగ్ వ్యవస్థలను ప్రతి రోజు సమీక్షించడం ద్వారా ఈ ప్రమాదాల నివారించడం సాధ్యమైందని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వివరించారు.

# ఆపరేషన్ కగార్‌పై మాట్లాడితే అర్బన్ నక్సల్ అన్నారు

మొదటిపేజీ తరువాయి..

గొప్ప కమ్యూనిస్టు నేత అని కొనియాడారు. సింగరేణి కార్మిక ఉద్యమంతో ఆయనకు ఆత్మీయ సంబంధం ఉందని తెలిపారు. 1974 ఫిబ్రవరి 17న జరిగిన ఈ కార్యాలయ పునాది కార్యక్రమానికి అప్పటి కాంగ్రెస్ మంత్రులు హాజరయ్యారని గుర్తు చేశారు. కాంగ్రెస్-కమ్యూనిస్టుల అనుబంధం విడదీయరానిదని స్పష్టంచేశారు. నేను ఎప్పటినుంచో కమ్యూనిస్టు భావజాలానికి మద్దతుగా ఉన్నాను. దేశంలో లౌకికవాదం, ప్రజాస్వామ్యం నిల దొక్కుకోవాలంటే లెఫ్ట్‌శక్తులు బలపడాలి.అసెంబ్లీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌తోపాటు కమ్యూనిస్టులతో కలిసి విజయాన్ని సాధించాం అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించిన ఆయన, ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీ భూసంపదను కార్పొరేట్ కంపెనీలకు దక్కించేందుకు ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. మావోయిస్టులు చర్చలకు సిద్ధమని ప్రకటించినా,కేంద్రం మారణ యత్నాలతో ముందుకు వెళుతోంది. ఇది బాధాకరం అని అన్నారు.



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో సత్తా చాటుదాం

## పార్టీ మైనార్టీ సెల్ సమావేశంలో హరీష్ రావు

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**

హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో సత్తా చాటుదామని బీఆర్ఎస్ శ్రేణులకు ఎమ్మెల్యే హరీశ్‌రావు పిలుపునిచ్చారు. మాజీ మంత్రులు మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ హైదరాబాద్ మైనార్టీ విభాగం సమావేశాన్ని తెలంగాణ భవన్‌లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ తమది సెక్యులర్ ప్రభుత్వమని చెప్పుకొనే కాంగ్రెస్.. 20 నెలలు గడుస్తున్నా ఒక్క మైనార్టీనేతను మంత్రిగా చేయలేదన్నారు. హైడ్రా, మూసీ పేర్లతో రేవంత్ సర్కార్ ముస్లింల ఇళ్లను కూల్చి వారికి గూడులేకుండా చేసిందన్నారు. మైనార్టీల కోసం ఎన్నికల ప్పుడు హామీలు గుప్పించిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చాక వాటి అమలును పట్టించుకోవడంలేదని విమర్శించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ కు బుద్ధిచెప్పాలని మహమూద్‌అలీ, తలసాని, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ మైనార్టీలను కోరారు.

# నోయిడా కెమికల్ ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం

**నోయిడా- నేటి ప్రభాత సూర్య :**



నోయిడా సెక్టార్ 8లోని ఒక రసాయన కర్మాగారంలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. దీంతో ఫ్యాక్టరీ ఆవరణ నుండి పెద్ద ఎత్తున దట్టమైన పొగలు ఎగసిపడటంతో స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురియ్యారు. భారీగా మంటలు చెలరేగుతుండటంతో వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో అగ్నిమాపక దళాలు హుటాహుటినా సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను ప్రారంభించాయి. అగ్నిమాపక దళం తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చినట్లు- అధికారులు తెలిపారు. ఈ అగ్నిప్రమాదంలో నలుగురు కార్మికులు గాయపడ్డారు. పోలీసులు కూడా సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన కార్మికులను చికిత్స కోసం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

# ఇందిరమ్మ ఇళ్లలో ఎంపి కోటా పెట్టాలి

## సిఎం రేవంత్‌కు రఘునందన్ లేఖ

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**



ఇందిరమ్మ ఇళ్లలో ఎంపిలకు వాటా ఇవ్వాలని కోరుతూ..తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి మెదక్ ఎంపీ రఘునందన్ రావు బహిరంగ లేఖ రాశారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో ఎంపీలకు కూడా 40 శాతం కోటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేల మాదిరిగానే ఎంపీలు కూడా ప్రజల చేత ఎన్ని-కై-న ప్రజాప్రతినిధులే అని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా 17 మంది ఎంపీలకూ అవకాశం కల్పించాలని కోరారు. లబ్ధిదారుల ఎంపికలో సహేతుకత పెరగడానికి ఇది దోహదపడుతుందన్నారు. పేద ప్రజలకు మరింత న్యాయం జరగడం కోసమే ప్రధాన మంత్రి ఆవాస్ యోజన నిధులు కూడా ఇందులో వినియోగిస్తున్నట్లు- వివరించారు. గతంలో ఎంపీగా పనిచేసిన సీఎం రేవంత్ వెంటనే నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నట్లు- రఘునందన్‌రావు లేఖలో పేర్కొన్నారు.

# మల్నాడు డ్రగ్ పార్టీ కేసులో దర్యాప్తు ముమ్మరం

## 9 పబ్స్‌పై కేసులు నమోదు..నోటీసులు జారీ

**హైదరాబాద్-నేటి ప్రభాత సూర్య :**

మల్నాడు రెస్టారెంట్ డ్రగ్ పార్టీ కేసులో ఈగిల్ టీమ్ దర్యాప్తును ముమ్మరం చేసింది. 9 పబ్స్ పైన ఈగల్ కేసులు నమోదు చేసింది. ఇప్పటికే, పబ్బుల యజమానులకు నోటీసులు జారీ చేసింది. వచ్చే వారం తమ ఎదుట హాజరు కావాలని పబ్బు యజమానులకు నోటీసులు అందజేశారు. మల్నాడు రెస్టారెంట్ సూర్యతో ముగ్గురు పబ్ యజమానులతో సంబంధాలు ఉన్నట్లు- సమాచారం. మూడు పబ్స్ యజమాలతో కలిసి డ్రగ్ పార్టీలు నిర్వహించినట్లుగా ఈగల్ టీమ్ గుర్తించింది. అయితే, పబ్బుల్లో డ్రగ్స్ పార్టీ కోసం ప్రిజం పబ్, ఫామ్ పబ్, బర్డ్ బాక్స్ పబ్, బ్లాక్ 22 పబ్, వాక్ కోరా పబ్, బ్రాడ్ వే పబ్స్ కు చెందిన యాజమాన్యాలు ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి. అయితే, వాక్ కోరా పబ్, బ్రాడ్ వే పబ్, బ్రాడ్ వే యజమానులపై పోలీసులు కేసు నమోదు చేశారు. క్వాక్ పబ్ రాజా శేఖర, కోరా పబ్ పృద్వి వీరమాచినేని, బ్రాడ్ వే పబ్ ఓనర్ రోహిత్ మాదిశెట్టిలపై కేసు నమోదు చేసినట్లు- తెలిపారు. ఈ ముగ్గురు పబ్బు యజమానులతో కలిసి డ్రగ్ పార్టీలు నిర్వహించినట్లు- సూర్య పేర్కొన్నారు.



# చెయ్యి తడిపితే చాలు...



**ఎల్బీనగర్ జోన్ ప్రతినిధి- నేటి ప్రభాత సూర్య :**

- రాంగ్ రూట్ అయినా రైట్ రూటే..?
- విమర్శలు వస్తున్నా పట్టించుకోని అధికారులు
- కొత్తపేట అష్టలక్ష్మి కాలనీలో భారీ భవన నిర్మాణం
- అనుమతులు లేకుండానే కొనసాగుతున్న నిర్మాణం
- 60 ఫీట్ల రోడ్డు మాస్టర్ ప్లాన్‌లో నున్న స్థలంలో ఆ కట్టడం
- అయినా పట్టించుకోని అధికారులు
- సొంత సంపాదన కోసం ప్రభుత్వ ఆదాయానికి గండి
- ఇప్పటికైనా అధికారుల తీరు మారేనా..,?

చెయ్యి తడిపితే చాలు రాంగ్ రూట్ అయినా రైట్ రూట్ అన్నట్లుగా సరూర్ నగర్ సర్కిల్ పట్టణ ప్రణాళిక అధికారులు తీరు తయారైంది. అధికారుల పనితీరుపై బహిరంగ విమర్శలు వస్తున్నా పట్టించుకోవడం లేదు. ఒకవైపు హైడ్రా రంగంలోకి దిగి అక్రమ కట్టడాలను కూల్చుతుంటే.. మరోవైపు సరూర్ నగర్సర్కిల్ అధికారులు మాత్రం అక్రమ కట్టడాలను ప్రోత్సహించడం వింతగా కనిపిస్తోంది. దీంతో అధికారుల తీరు ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టేలా ఉందని విమర్శలు వస్తున్నాయి. సెల్లార్ తో పాటు ఏకంగా బహుళ అంతస్తుభవన నిర్మాణం కొనసాగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదు. వివరాలలోకి వెళితే హైదరాబాద్ నగరంలోని కొత్తపేట అష్టలక్ష్మి కమాన్ రోడ్ లో ఈ అక్రమ భవన నిర్మాణం కొనసాగుతోంది. అది కూడా జిహెచ్ఎంసి కార్యాలయానికి కూతవేటులో జరగడం విశేషం. ఈ నిర్మాణాలపై ఫిర్యాదులు వచ్చినా అధికారులు కేవలం నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. నోటీసులు దాటి చర్యలకు మాత్రం దిగటం లేదు. ఆ రోడ్డును 60 ఫిట్ల రోడ్డుగా మార్చాలని మాస్టర్ ప్లాన్ ఉంది. అలాంటి మాస్టర్ ప్లాన్ ఉన్న రోడ్డులో ఏలాంటి సెట్ బ్యాక్ లేకుండా అక్రమంగా నిర్మాణం కొనసాగుతుంది. అది కూడా బహుళ అంతస్తు నిర్మాణం. ఈ వాస్తవం టౌన్ ప్లానింగ్ అధికారులకు తెలిసినా నోరు ఎత్తకపోవడం గమనార్హం. దీని వెనుక లంచాలు పెద్ద ఎత్తున అందినట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ఈ నిర్మాణం విషయం లో పలువురు టౌన్ ప్లానింగ్ అధికారులకు పిర్యాదు చేస్తే కేవలం నోటీసులు ఇచ్చి చేతులు కట్టుకుని కూర్చున్నారన్న విమర్శ వస్తోంది. వాస్తవానికి అనుమతులు తీసుకొని భవన నిర్మాణాలు కొనసాగితే ప్రభుత్వ ఖజానాకు ఆదాయం రావడమే కాకుండా భవిష్యత్తులో ఎలాంటి మాస్టర్ ప్లాన్ కు ఆటంకం ఉండదు. ఈ నిర్మాణం విషయం లో పలువురు టౌన్ ప్లానింగ్ అధికారులకు పిర్యాదు చేస్తే కేవలం నోటీసు లు ఇచ్చిన అధికారులు అందిన కాడికి దండుకొని చేతులు దులుపుకున్నారన్న ఆరోపణలు వెలువాడుతున్నాయి. అనుమతులరూపంలోప్రభుత్వనీకి రావాల్సిన అదయానికి గండికొడుతున్న అధికారులు కేవలం మా జేబులు నిండితే చాలు అన్నట్లు వ్యవహారిస్తున్నారు ఇప్పటికైనా జోనల్ కమీషనర్ సంబందించిన అక్రమ నిర్మాణానికి గుర్తించి తగినచర్యలు తీసుకోవాలని ప్రజలు సదరుకాలనీ వాసులుకోరుతున్నారు..

# పురోగతిలో అమెరికాతో వాణిజ్య చర్చలు

## వాణిజ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేష్ అగర్వాల్

**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :**



అమెరికాతో వాణిజ్య చర్చలు నడుస్తున్నాయని వాణిజ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేష్ అగర్వాల్ గురువారం తెలిపారు. భారతదేశం-అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంలో అగర్వాల్ ముఖ్య సంధాన కర్తగా ఉన్నారు. ఇప్పటికే పలుమార్లు అమెరికాతో వాణిజ్య చర్చలు జరిపారు. త్వరలోనే ఒక కొలిక్కి అవకాశం ఉన్నట్లు కనిపిస్తోంది. వాస్తవానికి ట్రంప్ విధించిన డెడ్‌లైన్ గడువు జూలై 9తో ముగిసిపోయింది. అయితే కొన్ని దేశాలకు ఆగస్టు 1 వరకు గడువు పొడిగించారు. అయితే అమెరికా.. భారత్‌లో వ్యవసా యం, పాడి పరిశ్రమపై మినహాయింపులు కోరుతోంది. ఈ రెండు కూడా భారతదే శంలో చాలా సెంటిమెంట్. ఈ నేపథ్యం లోనే ఇరు దేశాల మధ్య వాణిజ్య చర్చలు సందిగ్ధంలో పడ్డాయి. తాజాగా ఇదే అంశంపై గురువారం రాజేష్ అగర్వాల్ స్పందిం చారు. ఎగుమతి లాజిస్టిక్స్‌పై జరిగిన కార్యక్రమంలో అగర్వాల్ వాణిజ్య ఒప్పందాలపై మాట్లాడారు. అమెరికా-భారత్ మధ్య వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేయడానికిభారతదేశం ప్రయత్నిస్తోందని చెప్పారు. ఈ ఒప్పందం యొక్క మొదటి దశను సెప్టెంబర్-అక్టోబర్ నాటికి ముగించడానికి లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. భారతదేశం ఇప్పటి వరకు 26 దేశాలతో 14కి పైగా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు అమలు చేసిందని అగర్వాల్ అన్నారు. ప్రస్తుతం ప్రధాన మార్కెట్లతో అనుసంధానం అవుతున్నామని.. ఇప్పటికే యూకేతో ఒక ఒప్పందాన్ని ముగించినట్లు పేర్కొన్నారు. యూరోపియన్ యూనియన్‌తో కూడా చర్చల దశలో ఉన్నట్లు- తెలిపారు. ఇక భారతదేశం.. చిలీ, పెరూ వంటి లాటిన్ అమెరికన్ దేశాలతో కూడా వాణిజ్య ఒప్పందాలపై చర్చలు జరుపుతున్నట్లు- చెప్పుకొచ్చారు. ఆస్ట్రేలియా, యూఏఈలతో వాణిజ్య ఒప్పందాలు ఉన్నాయని.. న్యూజిలాండ్‌తో కూడా చర్చలు జరుపుతున్నట్లు- వెల్లడించారు. ప్రధాన ఆర్థిక వ్యవస్థలతో పెద్ద ఎత్తున ఒప్పందాలు చేసుకోబోతున్నట్లు- ఆయన చెప్పుకొచ్చారు. ప్రిల 2న ట్రంప్.. ఆయా దేశాలపై సుంకాలు విధించారు. అయితే ఆయా దేశాల నుంచి వ్యతిరేకత వ్యక్తమవ్వడంతో ఈ నిర్ణయాన్ని మూడు నెలల పాటు- తాత్కాలికంగా వాయిదా వేశారు. అయితే ఆ డెడ్‌లైన్ మొన్న జూలై 9తో ముగిసింది. ఈ మేరకు ఆయా దేశాలను హెచ్చరిస్తూ లేఖలు కూడా రాశారు. ఇక రెండు మిత్ర దేశాలకు ఇప్పటికే సుంకాలు విధించారు. మిగతా దేశాలకు ఆగస్టు 1వరకు గడువువిధించారు. ఈ లోపు అమెరికాతో ఒప్పందాలు చేసుకో వాలని సూచించారు. ప్రస్తుతం అమెరితో యూకే, వియత్నాం మాత్రమే ఒప్పందాలు చేసుకున్నాయి. చైనా మాత్రం పరస్పరం తాత్కాలింగా తగ్గించుకోవాలని నిర్ణయం తీసుకున్నాయి.

# పెన్షన్ డబ్బుల కోసం కిరాతకం

## తల్లిని బండరాయితో మోది హత్య

**నిజామాబాద్- నేటి ప్రభాత సూర్య :** పింఛన్ డబ్బుల కోసం తల్లిని ఓ దుర్మార్గ కుమారుడు హత్య చేసాడు. ఈ సంఘటన నిజామాబాద్ జిల్లాలోని వర్ని పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. మోస్రా మండలం జలాల్పూర్ గ్రామానికి చెందిన గొల్ల సాయవ్వ (57) కుమారుడు గొల్ల సాయిలు తల్లి పింఛన్ డబ్బుల విషయంలో గొడవ పడి డబ్బుల ఇవ్వకపోవడంతో తల్లిని బండరాయితో తల, ఛాతి, కడుపు మీద బలంగా కొట్టడంతో తీవ్రంగా గాయపడింది. ఇది గమనించిన చుట్టుపక్కల కాలనీ వాసులు 108 అంబులెన్స్‌కు ఫోన్ చేయగా సాయవ్వను బోధన్ ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లి వైద్యులు పరీక్షించగ అప్పటికే మృతి చెందిందని తెలిపారు. మృతురాలి చెల్లెలు కొడుకు జెట్టి మహేష్ ఫిర్యాదు మేరకు వర్ని ఎస్ఐ మహేష్ కేసు దర్యాప్తు చేపట్టారు.

# ఎసిబికి చిక్కిన నిమ్జ్ అధికారులు

**సంగారెడ్డి- నేటి ప్రభాత సూర్య :**

జిల్లాలో అవినీతి నిరోధక శాకు రెండు పెద్ద అవినీతి తిమింగళాలు చిక్కాయి. గురువారం జహీరాబాద్ లోని నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ మానుఫ్యాక్చరింగ్ జోన్(నిమ్జ్) అధికారులు ఎసిబి వలలో పడ్డారు. నిమ్జ్ డిప్యూటీ కలెక్టర్ రాజు, డిప్యూటీ తహసీల్దార్ సతీశ్ లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టు-బడ్డారు. భూసేకరణ పరిహారం చెక్కులు ఇచ్చేందుకు లంచం అధికారులు డిమాండ్ చేయడంతో బాధితరులు ఎసిబిని ఆశ్రయించారు. దీంతో పక్క ప్రకారం.. బాధితుల నుంచి 65 వేల రూపాయలు లంచంగా తీసుకుంటు-ండగా అధికారులు రాజు, సతీశ్ లను ఎసిబి పట్టు-కుంది. ఇద్దరిని అదుపులోకి తీసుకున్న ఎసిబి అధికారులు విచారిస్తున్నారు.

# సిట్ విచారణకు సహకరించని ప్రభాకర్ రావు

## సుప్రీంలో పిటిషన్ వేయనున్న సిట్ అధికారులు

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**



ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి సిట్ అధికారులు ఢిల్లీకి వెళ్లారు. వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్, సిట్ అధికారి ఏసీపీ వెంకటగిరి ఢిల్లీకి చేరుకున్నారు. ఇప్పటివరకూ ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావును సిట్ అధికారులు ఐదుసార్లు విచారించారు. ఐదుసార్లు సుమారు నలభై గంటల పాటు ప్రభాకర్‌రావును సిట్ విచారించింది. అయితే విచారణలో సమాధానాలు చెప్పకుండా ఎస్ఐబీ మాజీ చీఫ్ అధికారుల సహనాన్ని పరీక్షించారు. ఈ క్రమంలో ప్రభాకర్‌రావు విచారణకు సహకరించకపోవడంతో అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. సుప్రీంకోర్టులో ప్రభాకర్ రావుకు ఉన్న రిలీఫ్ రద్దు చేయాలంటూ పిటిషన్ దాఖలు చేయాలని సిట్ అధికారులు నిర్ణయించారు. ఇందులో భాగంగానే డీసీపీ విజయ్ కుమార్, ఏసీపీ వెంకటగిరి ఢిల్లీకి వెళ్లారు. గురువారం సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నారు. పిటిషన్‌లో ప్రభాకర్ రావు మినహాయింపులు రద్దుచేయాలని కోరనున్నారు. ప్రభాకర్‌రావును కస్టోడియల్ విచారణ చేస్తే కీలకమైన విషయాలు వెలుగు చూస్తాయని సిట్ అధికారులు భావిస్తున్నారు. మరోవైపు ప్రభాకర్‌రావును ఆగస్టు ఐదు వరకు అరెస్టు చేయవద్దంటూ సుప్రీంకోర్టు ఇదివరకే ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో సిట్ అధికారులు ఢిల్లీకి వెళ్లి సుప్రీం కోర్టులోపిటిషన్ వేయాలని నిర్ణయం తీసుకున్నారు. అయితే, ఇప్పటివ రకూ సిట్ అధికారులను ప్రభాకర్‌రావు తప్పుదోవ పట్టించే విధంగానే సమాధానాలు చెబుతూవచ్చారు. తనకేమీ సంబంధం లేదని, తన పైస్థాయి అధికారులు ఇచ్చిన ఆదేశాలనే అమలు చేశానని, వ్యక్తిగతంగా ఫోన్ ట్యాపింగ్ చేయమంటూఎవరికీ ఉత్తర్వులు ఇవ్వలేదంటూ చెప్పుకొచ్చారు. కానీ ఈ కేసులో అరెస్ట్ అయిన ఐదుగురు నిందితులు ఇచ్చిన స్టేట్‌మెంట్ ప్రకారం. ప్రభాకర్‌రావు ఆదేశాల మేరకే తాము ఇదంతా చేశామని చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో ఆగస్టు 5 వరకు ప్రభాకర్‌రావును అరెస్ట్ చేయొద్దంటూ సుప్రీంకోర్టుఆదేశాలు ఇవ్వడంతో..సిట్ అధికారులకు ఆయన డిఫెన్సివ్ మోడ్‌లో సమాధానాలు చెబుతూ వస్తున్నారు. ఇలాంటి పరిస్థితు ల్లో సుప్రీం ఇచ్చిన మినహాయింపులను రద్దు చేస్తే ఎస్ఐబీ మాజీ చీఫ్‌ను కస్టోడి యల్ విచారణకు తీసుకునే అవకాశం ఉంటుంది.

# హెచ్‌సీఏలో రెండేళ్లలో 170 కోట్ల గోల్‌మాల్

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**

హెచ్‌సీఏలో రెండేళ్లలో 170 కోట్ల రూపాయలు గోల్‌మాల్ జరిగినట్లు సీఐడీ గుర్తించింది. ప్లేయర్స్ ఎంపికలో అవినీతి చేసినట్లు సీఐడీ విచారణలో వెల్లడైంది. హెచ్‌సీఏ సభ్యులు ప్లేయర్స్ తల్లిదండ్రులు నుంచి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేశారు. హెచ్‌సీఏలో చెక్ పవర్‌ను దుర్వినియోగం చేసినట్లు- తేలింది. బీసీసీఐ ద్వారా వచ్చిన నిధుల్లో గోల్‌మాల్ జరిగిందని సీఐడీ పేర్కొంది.

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావును తెలంగాణ సీఐడీ పోలీసులు బుధవారం అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఐపీఎల్ 2025 సమయంలో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో టికెట్ల వివాదం నేపథ్యంలో చేపట్టిన దర్యాప్తులో ఆర్థిక అక్రమాలు వెలుగుచూడటంతో.. జగన్‌మోహన్‌ని సీఐడీ అదుపులోకి తీసుకుంది. జగన్‌మోహన్‌తోపాటు- హెచ్‌సీఏ కోశాధికారి శ్రీనివాస్ రావు, సీఈవో సునీల్, ప్రధాన కార్యదర్శి రాజేందర్ యాదవ్, ఆయన భార్య కవితలను సీఐడీ అరెస్ట్ చేసి విచారించింది. ఈ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఎస్ఆర్‌హెచ్ నుంచి కాంప్లిమెంట్రీ- పాస్‌లను సైతం బ్లాక్‌లో అమ్ముకొని నిందితులు సొమ్ము చేసుకున్నారు. క్రీడాకారుల కోసం ఉపయోగించాల్సిన కాంప్లిమెంటరీ పాస్‌లలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని తేలింది. ఎస్ఆర్‌హెచ్‌పై జగన్మోహన్ రావు వేధింపుల వ్యవహారంలో యాజమాన్యం స్టేట్‌మెంట్‌ను సీఐడీ రికార్డ్ చేసింది. ఐపీఎల్ 2025 టికెట్ల కోసం జగన్‌మోహన్ రావు బ్లాక్‌మెయిల్‌కు పాల్పడినట్లు- ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం తీవ్ర ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఎస్ఆర్‌హెచ్,హెచ్‌సీఏ మధ్య టికెట్ల వివాదం నెలకొనడంతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం విచారణ జరిపి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. ఆ నివేదిక ఆధారంగా దర్యాప్తు చేయాలని సీఐడీని ప్రభుత్వం ఆదేశించింది. ఎస్ఆర్‌హెచ్, టీ-సీఏ ఇచ్చిన ఫిర్యాదుల ఆధారంగా సీఐడీ ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసింది. ఆర్థిక అక్రమాలు, పత్రాల ఫోర్జరీ, బ్లాక్‌మెయిలింగ్, బెదిరింపులు, నిధుల మల్లింపు విడుదల వంటి ప్రాథమిక ఆధారాలు సీఐడీ సేకరించింది. నివేదిక ఆధారంగా సీఐడీ కేసు నమోదు చేసి జగన్‌మోహన్ రావును అరెస్ట్ చేసింది.

# సంపాదకీయం

## జనాభా నియంత్రణ తక్షణావశ్యకత !

ప్రతి ఏటా జూలై 11వ తేదీన 'ప్రపంచ జనాభా దినోత్సవాన్ని' నిర్వహిస్తున్నారు. ప్రపంచ జనాభా ఇప్పటికే 800 కోట్లు దాటింది. భారతదేశ జనాభా అధికారికంగా 140కోట్లకు చేరుకుంది. ఇందులో పెరుగుదలే తప్ప తక్కు ఉండదని చెప్పొచ్చు. జనాభా పెరుగుదలతో పాటు కనీస వసతులు, వనరులు లేకపోవడంతో భారతదేశం ఇంకా పేదరికంలోనే మగ్గుతోంది. ఇకపోతే ప్రపంచవ్యాప్తంగా జనాభా పెరుగుదలకు, తరుగుదలకు సంబంధించిన విషయాల గురించి ప్రజలలో చైతన్యం తెచ్చేందుకుగాను ఐక్యరాజ్యసమితి 1989వ సంవత్సరంలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని ప్రారంభించింది. జనాభా నియంత్రణ అన్నది ఎవరికి వారు నిర్దేశించుకోవాల్సిన అవసరం ఉంది. ఆయా దేశాలు తమ దేశాల వనరుల ఆధారంగా నియంత్రణ చర్యలు పాటించాలి. నియంత్రణ లేకపోవడంతో ప్రపంచ జనాభా విపరీతంగా పెరిగి పోతున్నది. పెరిగిన జనాభా వలన పలు ప్రపంచ దేశాలు తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నాయి. ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేక సతమతమవుతున్నాయి. విద్య,వైద్యం,ఆరోగ్యం, త్రాగునీరు, పారిశుధ్యం వంటి అనేక అంశాల్లో ప్రభుత్వాలు ప్రజలకు న్యాయం చేయలేక పోతున్నాయి. పెరుగుతున్న జనాభా కారణంగా కనీస వసతుల కల్పన ఏ ప్రభుత్వాని కైనా తలకుమించిన భారంగా మారుతోంది.

గృహకల్పన, అక్షరాస్యత, నిరుద్యోగం, పౌష్టికాహారం, ఉద్యోగ కల్పన వంటి అంశాలు విషమ సమస్యలుగా మారాయి. ప్రకృతి వైపరీత్యాలతో అనేక దేశాలు సతమతమవుతున్నాయి. చాలా దేశాల్లో ఈనాటికీ కనీస విద్య గగకుసుమంలా మారింది. ఆహార సమస్యతో అనేక దేశాలు అలమటిస్తున్నాయి. మనదేశంలో త్వరలోనే జగనగణన జరుగనుంది. ఈ క్రమంలో ఈ వానాకాల పార్లమెంట్ సమావేశంలో మన ప్రతినిధులు దీనిపై చర్చించాలి. ఇప్పటికే 140 కోట్లకు జనాభా చేరుకున్న క్రమంలో జనాభా నియంత్రణపై దృష్టి సారించాలి. లేకుంటే భారతదేశ వనరులు బతకడానికి సరిపోవు. జనభా నియంత్రణపై ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. చైనాలాగా జనాభా నియంత్రించకపోతే రానున్నరోజుల్లో బతకడం దుర్లభంగా మారనుంది. చాలా దేశాలు దీన్ని పట్టించుకోక పోవడం వల్ల అనేకానేక సమస్యలు ఎదుర్కొంటున్నాయి. జన విస్ఫోటనంతో ఎన్ని రకాల విపరీత పరిణామాలు జరగాలో అన్నీ జరుగుతన్నాయి. పర్యావరణ విపరీత పరిస్థితుల కారణంగా అధిక వర్షాలు లేదా, అస్సలు వర్షాలు పడక పోవడం, వనరులన్నీ తగ్గిపోవడం వంటి విపరీత పరిణామాలు చూస్తున్నాం. ఆహారధాన్యాల కొరత ఏర్పడనుంది. ప్రకృతి విధ్వంసం జరిగింది. ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయి.

ఇలా ఎన్నో విపరీత పరిణామాలు చూస్తున్నాం. అవన్నీ అనుభవంలోకిస్తున్నాయి. ఎన్ని దుష్ప్రభావాలు కలగాలో కలుగుతున్నాయి. ఉన్న వనరుల విధ్వంసం జరిగింది. జనాలకు సరిపడా ఆహారధాన్యాలు అందడం లేదు. పంటలు తక్కువ....తినేవారు ఎక్కువయ్యారు. నిరుద్యోగం తాండవిస్తోంది. నానాటికి ప్రపంచంలో జనాభా పెరుగుతోంది. నానాటికి పెరుగుతున్న జనాభా..తద్వారా తలెత్తే దుష్పరిణామాలను ప్రజలకు వివరించేందుకు, వారికి ఆయా సమస్యలపై అవగాహన కలిగించేందుకు పూనుకోవాలి. పల్లెలు, పట్టణాలు, నగరాలు జనంతో కిటకిటలాడుతున్నాయి. హోటళ్ళు, సినిమా హాళ్ళ, షాపింగ్ మాల్స్, కూరగాయల మార్కెట్లు, హాస్పటల్స్.. ఇలా ఒకటేమిటి బ్యాంకుల నుండి బట్టల దుకాణాల వరకు ఎక్కడ చూసినా జనం. ఇసుక వేస్తే రాలనంత మంది జనంతో ప్రతీ ప్రాంతం కిటకిట లాడుతున్నది. దీంతో నివాస స్థలాలు కూడా భారంగా మారయి. ఇల్లు అందరికీ హక్కు అన్నది పోయి అదో కలగా మిగిలింది. అగ్రరాజ్యాలు సైతం ఆర్థికంగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నాయి. అన్నింటికి మించి ఆరోగ్య రంగంలో ముఖ్యంగా ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ విషయంలో ప్రపంచంలోని అనేక దేశాలు వెనుకబడి ఉన్నాము.

ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన సహస్రాబ్ది లక్ష్యాలను కూడా చేరుకోలేదు. అందరికీ ఆరోగ్యం అన్న లక్ష్యానికి ఇంకా దూరంగా వుండడానికి అధిక జనాభాయే కారణం. అయితే కొన్ని అంశాలలో అంతర్జాతీయ స్థాయి వైద్యం అందిస్తున్నామని చెప్పుకుంటున్నా...నేటికీ సామాన్యులకు అది కలగానే మిగిలింది. ఫార్మా, వ్యాక్సిన్ల రంగాల్లో ముందంజ వేస్తున్నా..జనాభాకు సరిపడా అందించలేని దుస్థితిలో ప్రపంచం ఉంది. మొత్తం మీద అధికా జనాభా ప్రధానంగా ఆరోగ్యరంగం అసమానతలకు కారణంగా మారింది. ఆధునిక జీవన శైలి, వివిధ రకాల ఆహారపు అలవాట్లతో మూడు ప్రధాన సమస్యలు మానవాళిని వెంటాడుతున్నాయి. ప్రస్తుతం రక్తపోటు, షుగర్ అనేవి చాలా సాధారణంగా మారిపోయాయి. కేవలం నగరాలు, పట్టణాలు కాకుండా పల్లెల్లోనూ ఈ సమస్యలు వెంటాడుతున్నాయి. కేవలం పని ఒత్తిడి కారణంగా ఈ జబ్బులు వస్తున్నాయన్నది సుస్పష్టం. సరైన ఆహారం తీసుకోకపోవడం, చిన్నారులు ఎక్కువగా ఎలక్ట్రానిక్ పరికరాలకు అలవాటు పడడం కారణాలుగా ఉన్నాయి. భారతదేశంలో ఊబకాయం కేసులు వేగంగా పెరుగుతున్నాయి. దీని కారణంగా ప్రజలు తీవ్రమైన వ్యాధుల బారిన పడుతున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా ఊబకాయం అనేది చిన్న సమస్య కాదని, ఇది ఒక వ్యాధిగా వృద్ధి చెందుతుందని చెప్పింది. స్థూలకాయం అంటే శరీరంలో కొవ్వు ఎక్కువగా ఉండట మని నిర్వచించారు. ఆకలిని అధిగమించేందుకు అడ్డమైన గడ్డీ తినడం వల్ల కూడా ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. ఇలాంటి వారికి సకాలంలో వైద్యం అందించాలన్నా ఖరీదుగా మారింది.

ప్రపంచంలో జనాభా పెరుగుదలను కట్టడి చేయాలన్న ఆలోచనలో ప్రభుత్వాలు లేకపోవడం ఈ దారుణానికి కారణంగా చూడాలి. ముఖ్యంగా భారత్, పాకిస్థాన్, బంగ్లాదేశ్ లాంటి దేశాలు జనాభా నియంత్రణపై దృష్టి పెట్టడం లేదు. దీంతో పెరుగుతున్న జనాభాతో వనరులపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఇది సకాలంలో చర్చించాల్సిన అతిపెద్ద సమస్యగా చూడాలి. జనాభా పెరుగుతున్న కొద్దీ సమస్యలు కూడా వాటంతట అవే పెరుగుతాయని గుర్తించాలి. ప్రతి కుటుంబం తమకు తాముగా జనాభా నియంత్రణకు కట్టుబడాలి. ప్రభుత్వాలు జనాభా నియంత్రణకు కఠిన చట్టాలు అమలు చేయాలి. లేకుంటే మరో పదేళ్లలో ఈ సమస్యను పరిష్కరిచలేని దశకు చేరుకోగలం.




# నదీజలాల సద్వినియోగంపై చర్చించాలి !

### పరస్పర అవగాహనతో కార్యాచరణ.. వృథా నీటిపై చర్చలతోనూ సత్ఫలితాలు

**అమరావతి/హైదరాబాద్, నేటి ప్రభాతసూర్య :** ఇరు రాష్ట్రాల మధ్య నదీజలాల విషయంలో స్పష్టమైన అవగాహనకు రావాల్సి ఉంది. నదీజలాలు ఏటా సముద్రంలో కలుస్తున్నాయి. వాటిని సద్వినియోగం చేసుకునేందుకు ఉమ్మడిగా ప్రాజెక్టుకులను నిర్మించుకోవడం, నిర్వహించుకోవడం అవసరం.అలాగే వాన నీటిని ఒడిసి పట్టుకోవడంలో ఇరు ప్రభుత్వాలు శ్రద్ధ చూపాలి. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు వాననీటిని వృధాగా పోకుండా ఉమ్మడిగా ప్రణాళికలు సిద్ధంచేయాలి. ఇటీవల కృష్ణా,గోదవారి బోర్డుల్లో పరస్పర ఫిర్యాదులతో నీటి పంచాయితీలను కొనసాగించారు. తాజాగా బనకచర్ల పేరుతో పంచాయితీ మొదలయ్యింది. ఇలా ఎవరిక వారు కాకుండా, కలసి నదీజలాల సద్వినియోగంపై ఇరు రాష్ట్రాలు చర్చించాలి. ఉమ్మడి ప్రయోజనాలు ఆశించాలి. పరస్పర నిందలతో లాభం లేదని గుర్తించాలి కృష్ణ, గోదావరిల నుంచిచుక్కనీరు సముద్రంలో కలవకుండా చూసుకోవాలి. అంతేత్ప రాజకీయప్రయోజనాల కోసం పంస్పరం దుమ్మెత్తి పోసుకోవడం తగదు. ఇది వాంఛనీయం కూడా కాదు. ఇటీవల మరోమారు తెలుగు రాష్ట్రాల సిఎంలు కూర్చుని విభజన సమస్యలను ప్రస్తావించారు. పరస్పర అవగాహనతో ముందుకు పోతామని ప్రకటించారు. అదే సందర్భంలో జల వనరుల విసయంలో పరస్పర అవగాహన అవసరం. సున్నితమైన సాగునీటి ప్రాజెక్టుల విషయంలో రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సుహృద్భావం ఉండాలే తప్ప రెచ్చగొట్టే విధానాలు సరికాదు. విపక్షాలు రెచ్చగొట్టి పబ్బం గడుపుకునే పరిస్థితి రాకుండా చూడాలి. ఉభయ ప్రభుత్వాలు వీలున్నంత త్వరగా సామరస్యంగా జల వివాదాలను పరిష్కరించుకుని ఇటు రాయలసీమ అటు తెలంగాణలోని కరువు ప్రాంతాలకు నీటిని తరలించే ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసుకోవాలి. ఇందులో ప్రదానంగా గోదావరి, కృష్ణాల నుంచి వృధాగా సముద్రంలో కలుస్తున్న నీటిని వినియోగించడంపై నిపుణులతో చర్చించాలి.

విభజనకు ముందువరకు కలసి వున్న మనం ఇప్పుడు జగడాలు పడడం తగనిపనిగా పాలకలు, రాజకీయ పార్టీలు,నేతలు గుర్తించాలి. సమస్యలను ఎగదోసే రాజకీయ పార్టీల నేతల తీరును ఎండగట్టాలి. పొరుగు రాష్ట్రాలతో గొడవలు వద్దనుకుంటున్న ఇరు తెలుగు రాష్ట్రాల సిఎంలు ఈ విషయంలో హుందాగానే ఉంటున్నందున సమిష్టిగా సమస్యలను పంచుకోవాలి. తెలంగాణ మంత్రులు కూడా సంయమనంతో సమస్యలను చర్చించాలి. ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో మన బంధాలు బలపడాలి. ప్రభుత్వాలు తమ వాటా నికర జలాలకు కట్టుబడి ఉంటూ, మిగులు జలాలను ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో సామరస్యంగా పరిష్కరించుకోవాలే తప్ప భావోద్వేగాలు రెచ్చ గొట్టడం వాంఛనీయం కాదు. నిజానికి కృష్ణా,గోదావరి చివరి బేసిన్‌లో ఉన్నవి తెలుగు రాష్ట్రాలే. ఈ రెండు రాష్ట్రాలు ఈ నీటిని ఎలా ఉపయోగించుకోవాల అన్నది నిర్ణయించుకోవాలి.




దీని ద్వారా ఇరు రాష్ట్రాల రైతాంగం బాగుపడుద్ది. సముద్రం లోకి నీరు వృధాగా పోకుండా ఉమ్మడిగా ప్రాజెక్టులను నిర్మించుకునే అవకాశాలను పరిశీలించాలి. ఘర్షణల వల్ల నష్టపోయేది రెండు రాష్ట్రాల్లోని తెలుగు ప్రజలే అని గమనించాలి.

కేంద్రం కూడా బోర్డులు ఏర్పాటు చేసినా ఫలితం కానరావడం లేదు. సమస్యలను పెద్దవిగా చేయకుండా పరిష్కరించే మార్గాలను చూపుతూ శాశ్వతంగా సమస్యలకు చెక్ పెట్టగలగాలి. ఆల్మట్టి,నారాయణపూర్ ప్రాజెక్టుల కారణంగా కృష్ణా నది కిందనున్న ప్రాజెక్టులకు ఇప్పటికే నీరు సక్రమంగా అందడం లేదు. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కర్ణాటక, మహారాష్ట్రలకు కేటాయించిన అదనపు జలాలను వారు వినియోగించుకుంటే ఉభయ తెలుగు రాష్ట్రాలకు మిగులు జలాలు కాదుకదా బచావత్ ట్రిబ్యునల్ కేటాయించిన నికర జలాలకు కూడా గ్యారంటీ ఉండదు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి కృష్ణా జలాల్లో తమ వాటాగా ఉన్న నికరజలాలకు గ్యారంటీని పొందడంతో పాటు బచావత్ ట్రిబ్యునల్ చెప్పిన పద్ధతిలో మిగులు జలాలను వినియోగించుకునే హక్కును తెలుగు రాష్ట్రాలు కాపాడుకోవాలి. ఇందుకోసం ముందుగా ఉభయ తెలుగు రాష్ట్రాల మధ్య పరస్పర విశ్వాసం, అవగాహన ఉండాలి. ఇరు రాష్ట్రాలు ఉమ్మడిగా కేంద్ర పెత్తనాన్ని ఎదు ర్కోవలసి ఉంది. ఎవరివాటాలను వారు వాడుకునే విధంగా నడుచుకోవాలి. వివాదాన్ని కేంద్రమే పరిష్క రించాలని కోరడమనేది శత్రువుకు జుట్టు ఇచ్చినట్లు అవుతుంది. నీటి సమస్యలు భావోద్వేగాలను తీవ్రతరం చేయడం సరికాదు. అనేక సమస్యలను పరిష్కరించ లేని కేంద్రం ఇక జల వివాదాలను సరిదిద్దుతుందన్న నమ్మకం లేదు. అందువల్ల ఉన్న ఒప్పందాల మేరకు నడుచుకునే విధంగా తెలుగు రాష్ట్రాల సిఎంలు చంద్రబాబు, రేవంత్‌రెడ్డి కూర్చుని మాట్లాడి సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలి. పోతిరెడ్డిపాడు నుంచి కిందకు పూర్తి స్థాయిలో నీరు రావాలంటే శ్రీశైలంలో 881 అడుగులు నీళ్లు ఉండాలి. శ్రీశైలంలో పూర్తి నీటి మట్టం 885 అడుగుల నీళ్లు ఉన్న రోజులు గత 20 ఏళ్లలో ఏడాదిలో 20 నుంచి 25 రోజులు కూడా లేవు. ఇలాంటి సమయంలో పోతిరెడ్డిపాడుకు పూర్తి స్థాయిలో నీటిని తీసుకెళ్లలేని పరిస్థితి.

మరోవైపు పాలమూరు రంగారెడ్డి, డిండి ప్రాజెక్టు, కల్వకుర్తి సామర్థ్యం పెంచి 800 అడుగులలోపే నీటిని తీసుకునే వెసులుబాటు తెలంగాణకు ఉందంటున్నారు. 796 అడుగుల వద్దే తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి చేస్తోంది. 800 అడుగుల్లోపు లోనే మీకు కేటాయించిన నీటిని వాడుకుంటే తప్పులేనప్పుడు.. 881 అడుగులు ఉంటే తప్ప నీళ్లు వాడుకోలేని పరిస్థితి మాకున్నప్పుడు.. మేం 800 అడుగుల వద్దే మాకు కేటాయించిన నీటిని తీసుకోవడంలో తప్పేముందని ఎపి అధికారులు ప్రశ్నిస్తున్నారు. నిజానికి ఈ విషయాలపై స్పష్టత రావాలి. అలాగే రాజకీయంగా మరిన్ని చర్చలు చేయాలి. ఈ క్రమంలో నదీ జలాల పంపిణీ, నీటి పారుదల ప్రాజెక్టుల నిర్వహణ విషయమై రెండు తెలుగు రాష్ట్రాల మధ్య మరింత లోతుగా చర్చలు సాగాలి. నిజానికి సమస్య ఎక్కడుందో ఆలోచించాలి. ప్రజలకు తాగునీరు, సాగు అవసరాలు, జల విద్యుత్తు, పారిశ్రామిక అవసరాలు... ఇలా నీటి వినియోగ ప్రాధాన్యతలు అంతర్జాతీయ సూత్రాలకు అనుగుణంగా నిర్ణయించబడి ఉన్నాయి. ఆయా నియమాలను పాటిస్తూ, ఏవైనా ప్రత్యేక పరిస్థితులు ఏర్పడితే సర్దుబాటు చేసుకొని పరస్పరంగీకారంతో ఉమ్మడి ప్రాజెక్టులను నిర్వహించుకోవాలి. అప్పుడు కృష్ణా, గోదావరుల్లో మనకు ఉన్నంత నీరును సద్వినియోగం చేసుకోవచ్చు.

## భద్రాద్రి అభివృద్ధికి చర్యలు ఏవీ

### దృష్టి సారించని మంత్రి తుమ్మల

**భద్రాద్రి- నేటి ప్రభాత సూర్య :** యాదాద్రి తరహాలోనే భద్రాద్రిని కూడా అద్భుత పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దే సంకల్పానికి ముహూర్తం కుదరడం లేదు. మరోవైపు పోలవరంతో భద్రాద్రికి ముప్పు అన్న ఆందోళన వస్తోంది. ఈ రెడు విషయాలపై ఎలాంటి స్పందనా కానరావడం లేదు. మరోవైపు భద్రాద్రి రక్షణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. భద్రాచలం ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్‌ప్లాన్ రూపకల్పన పై గతంలో మంత్రి తుమ్మల అధికారులతో చర్చించారు. పలుసూచనలు చేశారు. ఆలయ అధికారులు, దేవస్థానం పండితులు, స్తపతులతో కలిసి భద్రాద్రి అభివృద్ధి మాస్టర్ ప్లాన్ గురించి చర్చించారు. కానీ అవన్నీ పక్కకుపోయాయి. తుమ్మల రాజకీయంగా మల్లీ తెరపైకి వచ్చారు. ఈ క్రమంలో ప్రస్తుతం మాస్టర్‌ప్లాన్ రూపొందించాలని



స్థానికులు కోరుతున్నారు. యాదాద్రి లాగా కాకాపోయిన కొంతయినా చేసి భద్రాద్రిని పునర్నించాలని కోరుతున్నారు. భద్రాద్రి ఆలయాన్ని జాతీయస్థాయిలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దాలన్నదే తెలంగాణ ప్రభుత్వ సంకల్పంగా ఉందని నాటి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు. ఇక్కడ ఏటా శ్రీరామ నవమి, సీతారామ చంద్రస్వామి కల్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతాయి.అయినా ఆలయ అభివృద్ధిప్రణాళిక మాత్రం ముందుకు సాగడం లేదు. ఆలయ అభివృద్ధిని చేపట్టి భద్రాద్రిని పర్యాటకకేంద్రంగా తీర్చి దిద్దాలని స్థానికులుకోరుతున్నారు.

## పన్ను వసూళ్లలో నెరవేరని లక్ష్యం


### ఉద్యోగుల నిర్లక్ష్యంతో దక్కని ఫలితం

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** పన్నులపై వడ్డీలమీద వడ్డీల భారం పడడంతో,ఇంటిపన్నుల వసూళ్లు మందగించాయి. గ్రామాలు,పట్టణాల్లో ఇంటిపన్ను వసూళ్లు మందకొడిగా సాగుతున్నాయి. పట్టణాలు విస్తరించడం, కొత్తగా మున్సిపాలిటీలు ఏర్పడ్డా ప్రజల ఆదాయవనరులు పెరగడం లేదు. దీంతో పట్టణాల్లో వ్యాపారాలు చితికి పోతున్నాయి. పురపాలికలు రోజురోజుకు విస్తరిస్తుండగా, ఆ మేరకు ఆదాయం రావడం లేదు. పట్టణం అభివృద్ధి చెందడంతో పాటు ఓవైపు మాల్స్, వ్యాపార సముదాయాలు, మరోవైపు ఇళ్ల నిర్మాణాలు పెరుగుతున్నాయి. కానీ ఆ స్థాయిలో ఆదాయం మాత్రం పెరగడం లేదని అంటు న్నారు. మున్సిపాలిటీల పరిధిలోని దుకాణాల విషయంలో కొందరు అద్దె చెల్లిస్తుండగా, మరికొందరు పెండింగ్‌లో పెట్టడంతో మునిసిపల్ ఆదాయం దెబ్బతింటోంది. లీజుకు తీసుకున్న వారు పెద్ద మొత్తంలో సబ్ లీజుకు దుకాణాలను ఇచ్చుకుంటున్నారు. దీనివల్ల కూడా రావలసిన ఆదాయం రాకుండా పోతోంది. మునిసిపాలి టీకి పన్నుల వసూలు కూడా అంతంత మాత్రంగానే ఉంది. పన్ను వసూళ్ళలో నిర్లక్ష్యం వహించడం వంటి కారణాల వల్ల మునిసిపాలిటీకి రావాల్సిన మేర ఆదాయం రావడం లేదని తెలుస్తోంది. మాల్స్, వ్యాపార సముదాయాలు, ఇళ్ల నిర్మాణాలు విస్తరిస్తుండటంతో పట్టణం రోజురోజుకు పెరుగుతోంది. అయితే ఆస్థాయిలోఆదాయం మాత్రం రావడం లేదు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు సమకూర్చా లంటే పన్నుల రూపంలో ప్రజలు ఆదాయం చెల్లించాల్సి ఉంది.

# అటవీ సంపద పునరుద్ధరణకు చర్యలు

**ఆదిలాబాద్, నేటి ప్రభాతసూర్య :** రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం ప్రకారం పచ్చదనాన్ని 33 శాతానికి చేరాలంటే జిల్లాలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అధికారులు తెలిపారు. కేవలం ప్రభుత్వం ద్వారానే ఇది విజయవంతం కాదని, ప్రజల భాగస్వామ్యం కూడా అవసరమని అటవీ అధికారులు అన్నారు. అటవీశాఖ అధికారుల నిర్లక్ష్యం మూలంగా చాలా చోట్ల అడవి తగ్గిపోయింది. పచ్చదనం కాస్తా కనుమరుగై మైదానాలను తలపిస్తోంది. ఆదిలాబాద్ జిల్లా అంటే ఒకప్పుడు సువిశాల అటవీ ప్రాంతం ఇప్పుడు కాస్తా అడవి హరించుకుపోవడంతో వర్షాలు లేక ఏటా అక్కడక్క డ అల్ప వర్షాపాతం సైతం నమోదు అవుతోంది. అటవీ సంపదను పునరుద్ధరించి ఇలాంటి పరిస్థితులను అధిగమించడానికి ప్రభుత్వాలు మొక్కలు నాటే కార్యక్రమాలను అమలు చేస్తున్నాయి. ఏటా లక్షలాది మొక్కలను నాటుతూ పల్లెల్లో పచ్చదనం వెల్లివిరిసే లా చూస్తోంది. ఈసారి వర్షాలు అంచనాలకు తగ్గట్లుగా కురిస్తే నాటిన మొక్క ల్లో 70నుంచి 80శాతం మొక్కలు బతికే వీలుంది. ఈసారి భారీగా మొక్కలు నాటేందుకు నర్సరీల్లో మొక్కల పెంపకాన్ని ప్రభుత్వం భారీగా చేపట్టింది. గ్రామాలు, పట్టణాల్లో చైతన్యవంతులైన ప్రజలు మొక్కలు నాటే కార్యక్రమంలో భాగస్వాములైతే సంకల్పం నెరవేరినట్లేనని అధికారులు భావిస్తున్నారు.

- ప్రతి ఒక్కరూ కనీసం 20 మొక్కలు నాటాలి
- అప్పడే లక్ష్యం చేరుకోగలం



టేకు మొక్కలతో పాటు వివిధ రకాల పూలు, పండ్ల మొక్కలు, యూకలిప్టస్, కానుగ, వేప, జామాయిల్ తదితర రకాల మొక్కలు కొద్ది రోజుల్లోనే నాటేందుకు సిద్ధం కానున్నాయి. మొక్కలు నాటడంలో కొన్ని శాఖలు విఫలం అయ్యాయనే ఆరోపణలు ఉన్నాయి. ఈసారి మా త్రం అలాంటివి పునరావృతం కాకుండా పటిష్టవంతమైన చర్యలు తీసుకుంటున్నారు. నాటిన మొక్కలను బతికించుకునేందుకు ప్రభుత్వం ఈసారి ప్రత్యేకంగా దృష్టి సారించింది. వానలు సంవృద్ధిగా కురిసే అవకాశం ఉందన్న అంచనాల నేపథ్యంలో నాటిన మొక్కలకు జీవం పోసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయి. వాతావరణంలో అసమానతలు తొలగించేందుకు పర్యావరణాన్ని రక్షించడంలో మొక్కలు పెంపకం తప్పనిసరి అని అటవీ అధికారులు తెలిపారు. పర్యావరన హితం కోసం మొక్కలు నాటడడంలో ప్రతి ఒక్కరూ మమేకం కావాలని అన్నారు. ఇది లాభాపేక్ష లేని కార్యక్రమంగా చూడాలన్నారు. వర్షాలు సకాలంలో రావాలన్నా ప్రజలంతా మొక్కల పెపంపకంలో భాగస్వాములు కావాలన్నారు. అధికారులు,ప్రజాప్రతినిధులు ఏదైనా గ్రామాన్ని దత్తతగా భావించి పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని అన్నారు. వ్యాపార దృక్పథంతో చూడకుండా సమాజానికి ఏదైనా పదికాలాల పాటు మేలు కలిగేలా ఉండే ఇలాంటి కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొని భావితరాలకు పచ్చదనం, ఆరోగ్యకర సమాజాన్ని అందించాలని అన్నారు. నేషనల్ హైవే అథారిటీ వారికి అటవీ శాఖ వారు మొక్కలు నాటడం చేపడుతారని తెలిపారు. నేషనల్ హైవే వెంబడి మొక్కలు పెద్ద ఎత్తున నాటడం జరుగుతుందని తెలిపారు.

TGTEL/25/A0784
నేటి ప్రభాత సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక


## ఘనంగా గురు పూర్ణిమ వేడుకలు

- భక్తులతో కిటకిటలాడిన సాయి మందిరం
- సాయినాధునికి పుష్పార్చన నిర్వహిస్తున్న భక్తులు.
- చింతపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న సాయినాధుని భక్తులు.





**చింతపల్లి -నేటి ప్రభాత సూర్య**
మండల కేంద్రంలోని శిరిడి సాయి సన్నిధి దేవాలయంలో గురు పూర్ణిమ సందర్భంగా గురువారం భక్తులతో కిటకిటలాడింది. హైదరాబాద్ నాగార్జునసాగర్ రాష్ట్ర రహదారి పక్కనే ఉండడంతో తెలంగాణ రాష్ట్రం తో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన భక్తులు సాయినాధుని వేల సంఖ్యలో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురు పూర్ణిమ సందర్భంగా ఆలయంలోని కోటి పుష్పార్చన కనుల పండుగగా సాగింది. కోటి మల్లెపూలతో సాయినాధునికి ప్రత్యేక అభిషేకం కార్యక్రమాలను నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, కొడకొండ్ల రామచరణ్ చాముండేశ్వరి పీఠాధిపతి పాల్గొని ప్రత్యేక పూజలు సాయినాధునికి నిర్వహించారు. చింతపల్లి చౌరస్తా నుండి సాయి దేవాలయం వరకు మహిళలు కోలాట బృందాలతో భక్తి పాటలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మంచి కంటి ధనంజయ, కొమిరిశెట్టి వెంకటయ్య,ఊరె కృష్ణయ్య, కుంభం పుల్లారెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశం ఘనంగా నిర్వహణ

**ముఖ్యఅతిథి రాష్ట్ర కార్యదర్శి కాదశి రవీందర్**



**మంచిర్యాల, నేటి ప్రభాతా సూర్య. ప్రతినిధి జూలై 10:**
మంచిర్యాల జిల్లా కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా స్థాయి కార్యవర్గ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ అధ్యక్షత వహించారు. రాష్ట్ర కార్యదర్శి కాదశి రవీందర్ ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా చెన్నూర్, బెల్లంపల్లి, మంచిర్యాల నియోజకవర్గాల్లో పార్టీ బలోపేతంపై కీలక చర్చలు జరిగాయి. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీ నుంచి అభ్యర్థులను పోటీలో నిలిపేందుకు సన్నాహాలు ప్రారంభించాలని నిర్ణయించుకున్నారు. ప్రత్యేకంగా మహిళలు, బహుజన వర్గాలకు చెందిన ప్రజలు పార్టీలో చేరేలా చర్యలు చేపట్టాలని నేతలు అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు నాగుల కిరణ్ బాబు, బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు దాగం శ్రీనివాస్, బూడిద మల్లేష్, కుమ్మరి కృష్ణ చైతన్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## కోర్టు ఆవరణలో మొక్కలు నాటిన జడ్జి



**చెన్నూరు, నేటి ప్రభాతా సూర్య ప్రతినిధి జూలై 10:**
వన మహోత్సవాన్ని పురస్కరించుకొని చెన్నూరు జూనియర్ సివిల్ కోర్టు ప్రాంగణంలో గురువారం పచ్చదనం విస్తరించే కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో జడ్జి శ్రీ పర్వతనేని రవి గారు విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ %-% "చెట్లు మానవ జీవితానికి ఎంతో అవసరం. ఇవి పెరిగి నీడనిస్తాయి, గాలిని శుద్ధి చేస్తాయి, పర్యావరణాన్ని సమతుల్యం చేస్తాయి" అన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్క నాటి దాన్ని సంరక్షించాలని పిలుపు నిచ్చారు. చెట్లు భవిష్యత్ తరాలకు ఓ గొప్ప ఆస్తి అని, వన మహోత్సవంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాన్ని అటవీశాఖ సమన్వయంతో నెరవేర్చారు. విద్యార్థుల ఉత్సాహభరిత భాగస్వామ్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# చంద్రబాబును మెప్పించలేకపోతున్న మంత్రులు !

**నేటి ప్రభాతా సూర్య. ప్రతినిధి జులై 10.**
మంత్రుల పనితీరు ఆశించిన మేర ఉండటం లేదని సీఎం చంద్రబాబు మంత్రివర్గ సమావేశంలో నేరుగానే చెప్పారు. ఇక నుంచి రోజులు లెక్క పెట్టుకోవాలని హెచ్చరించినట్లుగా చెబుతున్నారు. ఆయన ఎవరి పనితీరుపై అసంతృప్తిగా ఉన్నారో బయటకు రాలేదు కానీ.. చంద్రబాబు ఇలా మంత్రులకు ప్రతీ కేబినెట్ భేటీలోనూ హెచ్చరికలు జారీ చేస్తూనే ఉంటారు. కొంత మంది మంత్రులపై వచ్చే అభియోగాలు.. మరికొందరు విధుల పట్ల నిర్లక్ష్యం చూపించడం వంటివి చంద్రబాబుకు అసహనం కల్పిస్తున్నాయి. మార్చుకునేవారు మార్చుకుంటారని ఎప్పటి కప్పుడు హెచ్చరికలు పంపుతూనే ఉన్నారు.

చాలా కొద్ది మంది మంత్రులు మాత్రమే రోజూ యాక్టివ్ గా కనిపిస్తూ ఉంటారు. విధుల నిర్వహణలో ఎలా ఉన్నా.. రాజకీయంగా వైసీపీ చేసే ఆరోపణలు స్పందించాల్సిన బాధ్యత.. ముఖ్యంగా తమ శాఖలపై లేదా రాజకీయంగా చేసే ఇతర ఘాటు వ్యాఖ్యలపై స్పందించాలని చంద్రబాబు కోరుకుంటున్నారు. తమ పార్టీ ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై ప్రసన్నకుమార్ రెడ్డి అత్యంత ఘోరంగా మాట్లాడితే టీడీపీలోని ఇతర నేతలు.. మంత్రులు స్పందించడానికి ఆలస్యమయింది. ఎందుకు స్పందించలేకపోతున్నారన్న ప్రశ్న చంద్రబాబుకు వస్తోంది. వైసీపీలో అయితే ఎవరు



మాట్లాడాలి.. ఏం మాట్లాడాలి అన్నదానిపై స్క్రిప్టులు వెళతాయి. కానీ టీడీపీలో అలా కాదు.. రాజకీయల నేతలకు స్వతంత్రం ఉంటుంది.

**ఫేక్ న్యూస్ ప్రచారంపైనా నిర్లిప్తత**
అయితే రాజకీయంగా స్పందించడానికి కొంత మంది మంత్రులు ఆలోచిస్తూ ఉండటానికి కారణాలు ఉన్నాయి. పొరపాటున ఓ మాట దొర్లినా.. తప్పుడు ఉద్దేశం లేకపోయినా వివాదం చేసి సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తారని దాని వల్ల సమస్యలు వస్తాయని కొంత మంది సైలెంటుగా ఉంటున్నారు. కొంత మంది మన శాఖ కాదుగా.. మన జిల్లా కాదుగా అని లైట్ తీసుకుంటున్నారు. ఇలాంటి విషయాల్లో పార్టీ నేతలకు గైడ్ చేసేలా పార్టీలో ఓ వ్యవస్థ ఉంటుంది. వారి నుంచి వచ్చే సూచనలు కూడా కొంత మంది మంత్రులు పాటించడంలేదు.

**అధికార విధుల విషయంలోనూ నిర్లక్ష్యం**
రాజకీయంగానే కాక విధి నిర్వహణలోనూ కొంత మంది మంత్రుల తీరుపై విమర్శలు వస్తున్నాయి. ఇటీవల ఓ మంత్రి కంప్యూటర్ల కొనుగోళ్లలో గోల్ మాల్ పాల్పడ్డారన్న ఆరోపణలు వచ్చాయి. అలాగే పేకాట శిబిరాల నిర్వహణ అంశం కూడా మీడియాలో వచ్చింది. ఇలాంటి వ్యవహారాలతో పాటు పలువురు తమ శాఖల విషయంలోనూ అంత చురుగ్గా ఉండటం లేదు. చాలా ఫైల్స్ పెండింగ్ లో ఉండిపోతున్నాయి. అదే సమయంలో సోషల్ మీడియాలో జరుగుతున్న తప్పుడు ప్రచారాలను సైతం తిప్పికొట్టలేకపోతున్నారు. దానిపై దృష్టిపెట్టడం లేదు. చంద్రబాబు ఆలోచనల్ని అర్థం చేసుకుని దానికి తగ్గట్లుగా తమ పని తీరును మార్చుకుంటే తప్ప .. కేబినెట్ లోని చాలా మందికి పదవుల గ్యారంటీ ఉండదని ఈసారి గట్టి సంకేతాలే వస్తున్నాయి.

# నేరరహిత సమాజ స్థాపనే మా లక్ష్యం

- గంజాయి వంటి మత్తు పదార్థాలను ఉక్కుపాదంతో అణిచివేస్తాం
- బెల్లంపల్లి ఏసిపి ఎన్. రవికుమార్

**మందమర్రి:నేటి ప్రభాతా సూర్య. ప్రతినిధి జులై 10.**
రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపీఎస్ (డీఐజీ) మరియు మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, నేరరహిత, భయరహిత సమాజ నిర్మాణంలో భాగంగా ఈ రోజు మందమర్రి పట్టణంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించబడ్డాయి.ఈ ఆపరేషన్‌ను బెల్లంపల్లి ఏసిపి ఎన్. రవికుమార్ స్వయంగా పర్యవేక్షించారు. ఆయన నేతృత్వంలో మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని విద్యానగర్, చెంచు కాలనీలలో ఉన్న పాత నేరస్తులు, రౌడీ షీటర్లు, సంఘ విద్రోహ శక్తుల ఇళ్లపై ఆకస్మిక దాడులు, తనిఖీలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఏసిపి.న్. రవికుమార్ మాట్లాడుతూ:, "గతంలో నేరాలు చేసిన వారిపై నిఘా కొనసాగుతోంది. గంజాయి అమ్మకం, వినియోగం, రవాణా వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలపై సహనం ఉండదు. ఎవరైనా ఈ మత్తుపదార్థాల వాడకాన్ని ప్రోత్సహిస్తే కఠిన చర్యలు, పీడీ యాక్ట్ నమోదు చేయడం సహా చర్యలు తీసుకుంటాం."తరువాత కాలనీలలో



కాలినడకన తిరుగుతూ, ఏసిపి ప్రతి షీటర్ ఇంటికి వెళ్లి వారి పరిస్థితులపై సమాచారం సేకరించారు.గతాన్ని మర్చిపోండి... మంచిగా జీవించండి. మీ పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించండి. నేర జీవితం వైపు మళ్లితే గట్టిగా ఎదుర్కొంటాం," అని ఆయన హెచ్చరించారు.ఆపరేషన్ అనంతరం మందమర్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో పాత బస్టాండ్ వద్ద నాకాబందీ నిర్వహించారు. ఇందులో:
నంబర్ ప్లేట్లు లేని, పత్రాలు లేని వాహనాలను సీజ్



బ్లాక్ ఫిల్మ్ అమర్చిన కార్లపై జరిమానాలు ఈ వాహనాలను నేరాలకు వినియోగించే ప్రమాదం ఉందని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణే పోలీసుల ధ్యేయమని, భవిష్యత్తులో మరిన్ని ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని ఏసిపి స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో ఎస్సై రాజశేఖర్ (మందమర్రి), ఎస్సై ప్రవీణ్ (కాసిపేట), ఎస్సై ఆంజనేయులు (దేవపూర్), అదనపు ఎస్సై శ్రీనివాస్, పోలీసులు మరియు ప్రత్యేక బలగాలు పాల్గొన్నారు.

## ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

**మందమర్రి త్రిశక్తి అష్టలక్ష్మి కామాఖ్య దేవాలయం ఆధ్యాత్మిక తపస్సుతో పుణ్యమయం**





**మందమర్రి,నేటి ప్రభాతా సూర్య. ప్రతినిధి జూలై 10.**
గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని మందమర్రిలోని శ్రీ శ్రీ త్రిశక్తి అష్టలక్ష్మి కామాఖ్య దేవాలయ ప్రాంగణం ఆధ్యాత్మిక తపస్సుతో ఉత్సవంగా మారింది. భక్తి శ్రద్ధలతో నిండిన ప్రత్యేక కార్యక్రమాలు గురువారం నాడు ఘనంగా నిర్వహించారు.ఉదయం 10:30 గంటలకు శ్రీ గురు మంత్ర పారాయణంతో వేడుకలు ప్రారంభమయ్యాయి. అనంతరం వేద మంత్రోచ్చారణల మధ్య శ్రీ వలభ మహా గణపతి పూజ, లలిత సహస్రనామ పారాయణం, వారాహి మరియు రాజశ్యామల హవనాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం 11:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:15 వరకు గురుపాదుకా అభిషేకం అర్చకుల పుణ్య హోమాల నడుమ శ్రద్ధగా నిర్వహించగా, అనంతరం పుష్పార్చన, తీర్థ ప్రసాద వితరణ, అన్నప్రసాదంతో భక్తులకు సమృద్ధిగా సేవలందించారు.సాయంత్రం 5:45 గంటలకు ప్రారంభమైన "శ్రీ గురు తత్వ విశిష్టత" అనే ఉపన్యాసం భక్తులను ఆధ్యాత్మికంగా అలరించింది. గురు మార్గం, జీవన మార్గదర్శకత గురించి లోతుగా వివరించారు. రాత్రి 7 గంటలకు లలిత సహస్రనామ పారాయణం, వేదగోష, చతుర్వేద పారాయణం, ఆశీర్వచనాలు, స్వస్తివచనాలతో కార్యక్రమాలు ముగిశాయి.
పర్వదినం సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి గురుపాద సేవలో పాల్గొని ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు. శాంతియుత వాతావరణంలో వేడుకలు సాగి, మందమర్రి ప్రాంతం ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రముగా మారింది.

## ప్రధానోపాధ్యాయుడిని విధుల నుండి తొలగించాలి

**మంచిర్యాల జిల్లానేటి ప్రభాతా సూర్య ప్రతినిధి. జులై 10:**
కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ...కోటపల్లిలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థినిల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న ఆశ్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయుడి పై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి సస్పెండ్ చేసి విధుల నుండి శాశ్వతంగా తొలగించాలని అన్నారు...జిల్లాలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థినిల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న ఘటనలు జరగడం బాధాకరమని సదరు ప్రధానోపాధ్యాయుడు విద్యార్థినులతో అసభ్యకరంగా మాట్లాడడం వారిని తాకరాని చోట తాకడం లాంటి పనులు చేస్తూ విద్యార్థినిలను మానసికంగా శారీరకంగా ఇబ్బందులకు గురి చేయడం పట్ల తక్షణమే సదరు ఉపాధ్యాయుడు పై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి సస్పెండ్ చేసి విధుల నుండి శాశ్వతంగా తొలగించి ఇలాం



టివి పునరావృతం కాకుండా ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు మరియు పాలనాధికారి, ఐటీడీఏ పీవో స్పందించి బాలికల ఆశ్రమపాఠశాలలోమహిళా ప్రధానోపాధ్యాయురాలను నియమించాలని అన్నారు.

## ఈవీఎంల భద్రతే ప్రధాన కర్తవ్యం: రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్

**రంగారెడ్డి- నేటి ప్రభాత సూర్య :**
రాష్ట్రంలోని అన్ని జిల్లాలో నియోజకవర్గాల సంఖ్య పెరగనున్న నేపథ్యంలో ఈవీఎం భద్రతకు అదనపు భవనాలను నిర్మించాలని రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డిని సూచించారు.రంగారెడ్డి జిల్లాలోని రాజేందర్ నగర్ ఈవీ ఎం గోడౌన్స్ నందు భద్రపరిచిన బ్యాలెట్ యూనిట్ లు, ఎన్నికల సామాగ్రిని గదులను రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సి. సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డితో కలిసి పరిశీలించారు.
ఈ సందర్భాంగా సీఈఓ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వివరాల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈవీఎంలు, బ్యాలెట్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పునర్విభజనలో భాగంగా భవిష్యత్తులో జిల్లాలో నియోజకవర్గాల సంఖ్య పెరగనున్నందున ఈవీఎంలు భద్ర పరిచేందుకు అదనపు భవనం నిర్మించాలని ఈ సందర్భంగా సంబంధిత అధికారులు సీఈవో, కలెక్టర్ దృష్టికి తెచ్చారు. దీనికి




స్పందించిన కలెక్టర్, త్వరలో కొత్త భవనం నిర్మించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజేందర్ నగర్ ఆర్డీఓ వెంకట్ రెడ్డి, తహశీల్దార్, వేర్ హౌస్ ఇంచార్జీ బొమ్మ రాములు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అతిగా మద్యం సేవించి వ్యక్తి మృతి

**మంచిర్యాల,నేటి ప్రభాతా సూర్య. ప్రతినిధి జూలై 10:**
చున్నంబట్టి వాడకు చెందిన ఆసం కిషన్ (36) అతిగా మద్యం సేవించడంతో మృతి చెందిన దుర్విపాకం చోటు చేసుకుంది. బుధవారం ఈ ఘటన జరిగినట్లు ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు.కిషన్ మద్యం సేవించి ఇంటికి వచ్చి మెట్లపై పడుకున్నాడు. తల్లి లక్ష్మి పిలిచినా స్పందించకపోవడంతో అతడిని వెంటనే మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించారు. ఈ ఘటనతో స్థానికంగా విషాదఛాయలు అలుముకున్నాయి.

## ఘనంగా మడేలమ్మ బోనాల జాతర



**చెన్నూరు:నేటి ప్రభాతా సూర్య. ప్రతినిధి జులై 10:**
పట్టణంలోని మడేలమ్మ దేవాలయంలో గురువారం బోనాల జాతరను రజక కులస్తులు ఘనంగా నిర్వహించారు. బోనాలతో నృత్యం చేస్తూ శోభాయాత్రగా ఆలయానికి చేరుకున్న భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ వేడుకలో రజక కుల సంఘం నాయకులు కొండపర్తి వెంకటరాజం, అయిలాలరమేష్తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ వృద్ధాశ్రమంలో ఆరకంటి మురళి జన్మదిన వేడుకలు



**చింతపల్లి- నేటి ప్రభాత సూర్య**
చింతపల్లి మండల కేంద్రంలో ఉన్నటువంటి ఆదర్శ వృద్ధాశ్రమంలో భారత రాష్ట్ర సమితి పార్టీ విద్యార్థి విభాగం బిఆర్ఎస్వి చింతపల్లి మండల అధ్యక్షులు ఆరెకంటి మురళి మాదిగ జన్మదినం సందర్భంగా వృద్ధాశ్రమ వృద్ధులకు భోజనము,పండ్లు, గుడ్లు, బ్రెడ్ అందించడం జరిగింది. అనంతరం వారి మధ్య లోనే కేక్ కటింగ్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. అనంతరం జగన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ఆదర్శ వృద్ధాశ్రమంలో వృద్ధులకి ప్రభుత్వం అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని, అదేవిధంగా ప్రభుత్వ ఆదర్శ నిలయాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గోవింద్ శివ, ఆరెకంటి పృథ్వీరాజ్, ఇరిగి శివ పాల్గొన్నారు.

TGTEL/25/A0784
నేటి ప్రభాత సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక


## అర్హులైన వికలాంగులకు ఇందిరమ్మ ఇండ్లు

**-ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హామీ**

**-ఆసరా పింఛన్లు పెంచాలి**

**-ఎమ్మెల్యే రంగారెడ్డి కి వినతిపత్రం అందజేత**

**ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ బోడ ముత్యాలు**

యాచారం నేటి ప్రభాత సూర్య ( జులై 10):



ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో అర్హులైన వికలాంగులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఇబ్రహీం పట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హామీ ఇచ్చారు. గురువారం ఇబ్రహీం పట్నం ఎమ్మెల్యే కార్యాలయంలో ఆసరా పింఛన్లు వికలాంగులకు పెంచాలని వినతి పత్రం అందించారు. వికలాంగుల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. వికలాంగులకు ఏ ఆపద వచ్చిన, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మూలి మహేష్, వికలాంగుల మండల అధ్యక్షుడు దేరంగుల ఈశ్వర్, చెక్క రాజు, కొండ్రు శంకర్, జోగు సత్యం, మస్కు శేఖర్, పల్లాటి జగన్, తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

## : ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేల సాన్నిధ్యం



షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (జూలై 10):
గురు పౌర్ణిమ పుణ్యదినాన్ని పురస్కరించుకొని షాద్‌నగర్ సాయిబాబా కాలనీలోని శ్రీ సాయిబాబా ఆలయంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. పూజానంతరం ఇద్దరు నాయకులు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పలువురు మహిళలకు చీరలు అందించారు. అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ .. "గురువు ఆశీస్సులు లేని జీవితం అనర్థకమైనది. గురుపౌర్ణిమ అనేది మన జీవితాల్లో సత్సంగతికి, ఆధ్యాత్మికతకు గుర్తింపు ఇచ్చే పర్వదినం. ఈరోజు సద్గురువు సాయిబాబా ఆశీస్సులతో అందరికీ శాంతి, సౌఖ్యం కలగాలి" అంటూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులు ఎమ్మెల్యే మరియు మాజీ ఎమ్మెల్యేలను సన్మానించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, శేష సాయి దేవాలయం చైర్మన్ డాక్టర్ విజయకుమార్, సభ్యులు కమ్మదనం సుధాకర్, వెంకట్రామిరెడ్డి, తదితర ప్రముఖులు తిరుపతిరెడ్డి, అగ్గనూర్ బస్వం, కుమార్ గౌడ్, శ్రీశైలం గౌడ్, రఘు మారెడ్డి, నల్లమోని శ్రీధర్, మంగ అశోక్, నీరటి వాసు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం భక్తిమయం గా సాగిపోగా, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై, గురుపౌర్ణిమ మహాత్మ్యాన్ని గుర్తు చేసుకుంటూ సాయిబాబా ఆశీస్సులు పొందారు.

## బురాన్ మృతిపై ప్రగాఢ సానుభూతి..

## కుటుంబానికి భరోసా



షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (జూలై 10):
కేశంపేట్ మండలం పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన షేక్ హుస్సేన్ గారి తండ్రి బురాన్ మరణించిన విషాద వార్త తెలుసుకున్న గ్రామ యువ నాయకుడు ప్రేమ్ కుమార్ గౌడ్ బాధిత కుటుంబాన్ని వ్యక్తిగతంగా పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆ కుటుంబానికి తక్షణ సహాయంగా అంత్యక్రియల నిమిత్తం రూ. 5000 ఆర్థిక సహాయం అందజేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వృద్ధులు కుటుంబానికి, సమాజానికి నిలయమైన మార్గదర్శకులు. వారి భౌతిక లోకాన్ని విడిచి వెళ్లడమొక లోటే. బాధిత కుటుంబానికి ఏలాగైన అండగా ఉండటం మనందరి బాధ్యత" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు జగన్మోహన్ రెడ్డి, దశరత్, కర్నేకోట నరేష్, ఖాజాపాష మహ్మద్, మాధవ్, తక్రుబ్ తదితరులు పాల్గొని దివంగతునికి ఘనంగా నివాళులర్పించారు. ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించుకుంటూ కుటుంబానికి ధైర్యం ప్రసాదించాలని ఆశిస్తున్నాము, అని తెలిపారు.



గురు పౌర్ణమి సందర్భంగా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ సమీపంలోని ఖానాపూర్ లోగల శ్రీ సాయిబాబా ఆలయాన్ని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నాయకులు శ్రీ మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి(బంటి) సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మదుపు శ్రీ రమ్య వేణుగోపాల్ రావు, ఆలయ సిబ్బంది, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం -నేటి ప్రభాత సూర్య

## ప్రయాణికులకు శుభవార్త




**-ఇబ్రహీంపట్నం డిపో మేనేజర్**

**వెంకట నరసప్ప**

**-ఉదయం 5:00 గం. మాల్ నుండి**

**హైదరాబాదుకు బస్సు సౌకర్యం**

**-ప్రయాణికులందరూ సద్వినియోగం**

**చేసుకోవాలి**

**కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి**

**బట్టు శ్రీనివాస్**

యాచారం నేటి ప్రభాత సూర్య ( జులై 10):.
ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆదేశాల మేరకు ఉదయం 5 గంటలకు మాల్ నుండి హైదరాబాదుకు ప్రయాణికులకు బస్సు సౌకర్యం కల్పించినట్టు ఇబ్రహీంపట్నం డిపో మేనేజర్ వెంకట నర్సప్ప, సిఐ రాజేష్ తెలిపారు. గురువారం అనంతరం.. కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ బస్సు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే రంగారెడ్డి నీ కోరగా వెంటనే స్పందించారు. డిపో మేనేజర్ కి ఆదేశాలు జారీ చేసి బస్సు సౌకర్యం కల్పించారు. నల్లగొండ, రంగారెడ్డి జిల్లా ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కూరగాయల మార్కెట్ వ్యాపారస్తులు, ఉద్యోగులు, పూలు అమ్మే వ్యాపారస్తులు హర్ష వ్యక్తం చేశారు. ఇంతకుముందు ఉదయం బస్సు లేక అనేక ఇబ్బందులు పడుతున్నమని చెప్పారు. డిపో అధికారులకు, కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిన్నోళ్ల పద్మజాంగిర్, డ్రైవర్ యాదయ్య, కండక్టర్ జంగయ్య, మిద్దె జంగయ్య, కనక యాదయ్య, కండక్టర్ ప్రవీణ్ కుమార్ , నియోజకవర్గ కాంగ్రెస్ సేవాదళ్ ఉపాధ్యక్షులు గొల్లపల్లి భాస్కర్ గౌడ్, కడమంచి రాజు, గుడుకుంట్ల కృష్ణ, గొల్లపల్లి చిన్న భాస్కర్ గౌడ్, మారగొని జంగయ్య, చిన్నుల మల్లేష్, కొప్పుల వెంకటేష్ గౌడ్, కారోబార్ చెల్లి ప్రవీణ్, మెట్ల రాజు, నేనావత్ చందర్, జాపాల రాములు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ స్వరాజ్య స్థాపనే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



**మంచాల మండలంలో 108.50 లక్షలతో**

**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**



గ్రామ స్వరాజ్యం స్థాపన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. గురువారం మంచాల మండల పరిధిలోని లింగంపల్లి తాళ్లపల్లిగూడ, తిప్పాయిగూడ, చిత్తాపూర్, రంగాపూర్,చీదేడు గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే రూ. 108.50 లక్షల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో మంచాల మండలంను అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంచారని ఏ ఒక్క గ్రామంలో అభివృద్ధి జరుగలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజుల్లోనే అత్యధిక నిధులు తీసుకొచ్చి గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని రాబోయే రోజుల్లో అన్ని గ్రామాలను అభివృద్ధిలో ముందు వరుసలో ఉంచి గ్రామ స్వరాజ్యం స్థాపించడమే లక్ష్యంగా ముందుకెళ్తామని అన్నారు . ప్రభుత్వ సంక్షేమ పథకాలు రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, భూపతిగల్ల మహిపాల్, పాండురంగారెడ్డి, గుండమోని జయమ్మ, మంచాల సహ కార సంఘం చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వింజమూరి రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బైరిక రమాకాంత్ రెడ్డి, చీమల జంగయ్య యాదవ్, వింజమూరి ప్రేమాకర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, గోరె వీరేష్ గౌడ్, పెర్క మూర్తి,జిలమోని సత్తయ్య, నూతనగంటి సధానందం, జెనిగ వెంకటేష్, అనంగల్ల యాదయ్య, సుంకరి పాండరీనాథ్, ఎర్పుల యాదయ్య, కిషన్ నాయక్, కారింగు జంగయ్య గౌడ్, ముచ్చర్ల వెంకటేష్,గుడిమల్ల చంద్రయ్య, మాసయ్య గౌడ్, మార సురేష్, బూరుగు ఐలేష్ యాదవ్, అశ్వల బాలరాజు, తిరుమలేష్, కోటి నాయక్, జిలమోని పాండు బాల్ రెడ్డి, మాధవరెడ్డి, రామకృష్ణ, యశమోని శేఖర్, కందకట్ల జైపాల్ రెడ్డి, గణేష్ యాదవ్, కొమురయ్య,చంద్రయ్య, అనిరెడ్డి జంగారెడ్డి, భరత్ రెడ్డి, పాలకూర శేఖర్, కాట్రోత్ రాజు, చేతాళ్ళ సతీష్, గాలయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రావుల రాఘవ, ఎంఆర్ఆర్ యువసేన మండల అధ్యక్షులు మంతని శివ యాదవ్, కసరమోని రాజేష్ యాదవ్, అనిల్ రాజు, ఎన్నిదుల సురేష్, ఎర్పుల రాజు, ఎంపీడీఓ బాలశంకర్, తహసిల్దారు ప్రసాదరావు, పంచాయతీ రాజ్ డీఈ ఇంద్రసేనారెడ్డి, ఏఈ మల్లారెడ్డి తదితర అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## రైతులను అరిగోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**లివ్యవసాయ కార్యాలయం వద్ద రైతులతో**

**కలిసి బిఆర్ఎస్ నిరసన.**

**లివ్యవసాయ గుర్తింపు కార్డుల కోసం రైతుల**

**పడిగాపులపై మండిపాటు.**

**లిబిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సత్తు**

**వెంకటరమణారెడ్డి.**





ఇబ్రహీంపట్నం- నేటి ప్రభాత సూర్య, జోన్ ఇంచార్జ్
రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకిచ్చిన హామీలను నెరవేర్చకపోగా రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నదని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు , జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి విమర్శించారు. వ్యవసాయ గుర్తింపు కార్డుల కోసం రోజుల తరబడి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న రైతులు మరియు బిఆర్ఎస్ పార్టీ నేతలతో కలిసి ఇబ్రహీంపట్నం వ్యవసాయ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా రైతుల గుర్తింపు కార్డుల నమోదు ప్రక్రియను ప్రారంభించి రెండున్నర నెలలు గడుస్తున్నా రాష్ట్రంలో పది శాతం కూడా పూర్తి కాలేదని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల్లో మీ సేవా కేంద్రాలు ఇతర కేంద్రాల్లో కూడా నమోదు చేస్తుంటే మన రాష్ట్రంలో పట్టించుకునే నాథుడే లేడని మండిపడ్డారు. కేవలం వ్యవసాయ విస్తరణాధికారికి మాత్రమే ఆన్ లైన్ లాగిన్ ఇవ్వడంతో సగటున రోజుకు నలభై మందికి మించి నమోదు చేయలేకపోతున్నారని చెప్పారు. రైతు గుర్తింపు కార్డుకు నమోదు చేయకుంటే రైతుబంధు , రైతుబీమా , పియం కిసాన్ పథకాలు నిలిచిపోతాయనే ఆందోళనతో రైతులు నమోదు కేంద్రాల చుట్టూ రోజుల తరబడి తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. సగం మంది రైతులకు రుణమాఫీ ఎగగొట్టి , రెండు దఫాలు రైతుబంధు ఎగగొట్టి , క్వింటాలుకు 500 బోనస్ ఎగగొట్టి , ఈ దఫా సగం పొలాలకు రైతుబంధు ఎగగొట్టి నమ్మిన రైతులను కాంగ్రెస్ నట్టేట ముంచిందని మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో కరోనా కష్టకాలంలో కూడా ఊరూరా ధాన్యం కొనుగోళ్లు జరిగాయని కాంగ్రెస్ పాలనలో రైతులు పండించిన పంటలను కొనే దిక్కు లేకుండా పోయిందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల సమస్యలపై , రైతులకిచ్చిన హామీల అమలుపై దృష్టి సారించాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామల వారీగా రైతు గుర్తింపు కార్డుల నమోదు కోసం తేదీలు ప్రకటించాలని , ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటుచేయాలని , మీ సేవా కేంద్రాల్లో కూడా నమోదుకు అవకాశం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు చిలుకల బుగ్గరాములు , నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షుడు నిట్టు జగదీశ్ , మండల రైతు విభాగం కార్యదర్శి ఏనుగు సుధాకర్ రెడ్డి , ఖాల్సా రైతుబంధు అధ్యక్షుడు బూడిద నర్సింహారెడ్డి , మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మైసయ్య , యువజన విభాగం కార్యదర్శి ఈసరి మహేందర్ , రైతు నాయకులు గోపాల్ , శంకరయ్య , చంద్రశేఖర్ , శ్రీశైలం , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జిపై ఘోర రోడ్డు ప్రమాదం..

## ఇద్దరు మృతి





కొత్తూరు, ప్రభాత సూర్య (జులై 10)
కొత్తూరు బ్రిడ్జిపై ఘోర రోడ్డు ప్రమాదం స్పాట్లోనే ఒకరు మరొకరు చికిత్స పొందుతూ ఇద్దరు మృతి. కొత్తూరు సిఐ నరసింహారావు తెలిపిన వివరాల ప్రకారం జాతీయ రహదారి పై బుధవారం అర్ధరాత్రి సుమారు 11 సమయమున హైదరాబాద్ నుండి షాద్ నగర్ వైపు వెళ్తున్న లారీ %ూా-07-ుజీ%-1546 డ్రైవర్ నిర్లక్ష్యంతో వేగంగా వెళ్లడం తో నందిగామ నుండి కొత్తూరు వైపు వస్తున్నటువంటి %ూా -10-జూా% -7695 కారును బలంగా ఢీకొట్టడంతో ప్రమాదానికి గురైంది. కారులో ప్రయాణిస్తున్నటువంటి దిల్వార్ గూడా (జండాగూడెం) గ్రామానికి. చెందిన పరిగి చంద్రశేఖర్ రెడ్డి (38) అక్కడికక్కడే చనిపోగా, నందిగామ మండలం దేవుని మామిడిపల్లి గ్రామం చెందిన, ఎర్రగుంట చంద్రశేఖర్ రెడ్డి.(39) హైదరాబాద్ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తెల్లవారుజామున 5 గంటలకు చనిపోయారు. పరిగి మహేందర్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఇన్ స్పెక్టర్ నరసింహారావు తెలియజేశారు.

## ఆక్టోపస్‌ను సందర్శించిన ఎమ్మెల్యే



ఇబ్రహీంపట్నం- నేటి ప్రభాత సూర్య, జోన్ ఇంచార్జ్
ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలోని ఆక్టోపస్ 3వ బెటాలియన్ ఆఫీసర్ కమాండేంట్ ఎస్ డి. జమీల్ భాషా ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొన్నారు. బెటాలీయన్ సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ మీకు కావాల్సిన వసుతులను కల్పిస్తానని ప్రధానంగా మెయిన్ గేట్ నుండి నైనంపల్లి రోడ్డు వరకు హెచ్ఎండిఏ అధికారులతో మాట్లాడి మీకు కావలసిన రోడ్డు వసతిని కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యువనేత కపరిచందు, బెటాలియన్ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం మండల వనరుల

## (ఎం ఈ కార్యాలయానికి తాళం





ఇబ్రహీంపట్నం- నేటి ప్రభాత సూర్య, జోన్ ఇన్చార్జ్
ఇబ్రహీంపట్నంలో మధ్యాహ్న భోజన కార్మికుల 9,10 తరగతుల గుడ్ల పెండింగ్ బిల్లులు 10 నెలల నుండి ఇవ్వని ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని మధ్యాహ్న భోజన రాష్ట్ర అధ్యక్షులు యెలామోని స్వప్న అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇబ్రహీంపట్నం మధ్యాహ్న భోజనం కార్మికులకు 9,10 తరగతుల గుడ్ల బిల్లులు 10 నెలల పెండింగ్ లో ఉన్నటువంటి బిల్లులు ఇవ్వాలని సంవత్సరం నుండి కార్మికులు మండల ఎం ఈ ఓ కార్యాలయం, ఎస్ టి ఓ , కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరిగి తిరిగి యాష్టకుని ఇబ్రహీంపట్నం ఎంఈఓ ఆఫీసుకు తాళం వేయడం జరిగిందన్నారు. 10 స్కూల్ లో మధ్యన భోజన కార్మికులు మా బిల్లులు వచ్చేంతవరకు మేము తాళం తీయమని, తాళం వేసి నిరసన వ్యక్తం చేసిన మధ్యాహ్న భోజన కార్మికులు. ఈ కార్యక్రమంలో సిఐటియు మున్సిపల్ కన్వీనర్ సిహెచ్ ఎల్లేశా, ఎస్ ఎఫ్ ఐ విద్యార్థి సంఘం నాయకులు తరంగ్, బి ఆర్ ఎస్ విద్యార్థి విభాగ అధ్యక్షులు నిట్టు జగదీష్, మధ్యాహ్న భోజన కార్మికులు, భీమమ్మ, మంజుల,కల్పన,మార్తా జయమ్మ,సుక్కమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను నిరుపేద గడపకు చేరేలా కృషి చేస్తాం

**ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**




**ఇబ్రహీంపట్నం- నేటి ప్రభాత సూర్య, జోన్ ఇంచార్జ్**

. గురువారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని రాయపోల్ గ్రామంలో పర్యటించి పీఏసీఎస్ దండుమైలరం సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎరువుల గోదామ్ ను ప్రారంభించిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు నిరుపేదల గడప వరకు తీసుకెళ్ళటం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కర్తవ్యం అన్నారు. కాంగ్రెస్ హయాంలో అనేక సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని, అన్ని హామీలు నెరవేర్చడం జరుగుతుందని ప్రజలు అధైర్యపరవద్దని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, బిట్ల వెంకట్ రెడ్డి, మంకాల కరుణాకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యువజన విభాగ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గురుపౌర్ణమి సందర్భంగా రిటైర్డ్ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**షాద్ నగర్ జోన్ ఇంచార్జ్ (అల్వాలా దర్శన్ గౌడ్) నేటి ప్రభాత సూర్య:**

గురుపౌర్ణిమ సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఫర్ ఖ్ నగర్ మండలంలోని మొగిలిగిద్ద గ్రామంలో శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో విద్యా రంగానికి సేవలందించిన ఐదుగురు రిటైర్డ్ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని బీజేపీ మండల అధ్యక్షులు పిట్టల సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించగా, ముఖ్య అతిథిగా బీజేపీ షాద్‌నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ అందె బాబయ్య హాజరయ్యారు. అలాగే బీజేపీ రంగా రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి కక్కునూరి వెంకటేష్ గుప్తా కార్యక్రమంలో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా అతి ప్రాచీన సంప్రదాయమైనగురుపూజతో ప్రారంభమైన కార్యక్రమంలో ఉపాధ్యాయులకు పూజల అనంతరం శాలువాలు, జ్ఞాపికలు అందించి ఘనంగా సత్కరించారు. అందె బాబయ్య మాట్లాడుతూ, మన జీవితానికి మార్గదర్శ కులైన గురువులను గౌరవించడం ప్రతి ఒక్కరి సామాజిక, ఆధ్యాత్మిక బాధ్యత" అని పేర్కొన్నారు. అదే విధంగా వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ.. తల్లిదండ్రుల తర్వాత సమాజానికి ఉపాధ్యాయులే మూడో మూలధనం. వారికి కావలసిన గౌరవాన్ని కల్పించాలిఅనిసూచించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనుమారి వెంకటయ్య, శక్తికేంద్ర ఇంచార్జ్ పొగుల నర్సింలు, పోలేమోని గిరి, సారా అంజయ్య, బూత్ అధ్యక్షులు అంబటి శివశంకర్, మల్లెల ఆనంద్ కుమార్, మహేష్, రాఘవేందర్, మెట్టి రవి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అతిగా మద్యం సేవించి వ్యక్తి మృతి

**మంచిర్యాల,నేటి ప్రభాతా సూర్య. ప్రతినిధి జూలై 10:**

చున్నంబట్టి వాడకు చెందిన ఆసం కిషన్ (36) అతిగా మద్యం సేవించడంతో మృతి చెందిన దుర్విపాకం చోటు చేసుకుంది. బుధవారం ఈ ఘటన జరిగినట్లు ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. కిషన్ మద్యం సేవించి ఇంటికి వచ్చి మెట్లపై పడుకున్నాడు. తల్లి లక్ష్మి పిలిచినా స్పందిం చకపోవడంతో అతడిని వెంటనే మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించారు. ఈ ఘటనతో స్థానికంగా విషాదఛాయలు అలుముకున్నాయి.

## ఘనంగా మడేలమ్మ బోనాల జాతర



**చెన్నూరు:నేటి ప్రభాతా సూర్య. ప్రతినిధి జూలై 10:**

పట్టణంలోని మడేలమ్మ దేవాలయంలో గురువారం బోనాల జాతరను రజక కులస్తులు ఘనంగా నిర్వహించారు. బోనాలతో నృత్యం చేస్తూ శోభాయాత్రగా ఆలయానికి చేరుకున్న భక్తులు అమ్మవారికి బోనాలు సమ ర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ వేడుకలో రజక కుల సంఘం నాయ కులు కొండపర్తి వెంకటరాజం, అయిలాలరమేష్‌తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ వృద్ధాశ్రమంలో ఆరకంటి మురళి జన్మదిన వేడుకలు

**చింతపల్లి- నేటి ప్రభాత సూర్య**

చింతపల్లి మండల కేంద్రంలో ఉన్నటువంటి ఆదర్శ వృద్ధాశ్రమంలో భారత రాష్ట్ర సమితి పార్టీ విద్యార్థి విభాగం బిఆర్ఎస్వి చింతపల్లి మం డల అధ్యక్షులు ఆరెకంటి మురళి మాదిగ జన్మదినం సందర్భంగా వృద్ధాశ్రమ వృద్ధులకు భోజనము,పండ్లు, గుడ్లు, బ్రెడ్ అందించడం జరి గింది. అనంతరం వారి మధ్య లోనే కేక్ కటింగ్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. అనంతరం జగన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ఆదర్శ వృద్ధాశ్రమంలో వృద్ధులకి ప్రభుత్వం అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని, అదేవిధంగా ప్రభుత్వ ఆదర్శ నిలయాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గోవింద్ శివ, ఆరెకంటి పృథ్వీరాజ్, ఇరిగి శివ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**టిటి ఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గేర నర్సింహ్మా.**



**చింతపల్లి -నేటి ప్రభాత సూర్య**

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ చింతపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కుటుంబ సంక్షేమ నిధి జిల్లా కన్వీనర్,జిల్లా కార్యదర్శి గేర నరసింహ్మా సారథ్యంలో టి ఎస్ యుటిఎఫ్ చింతపల్లి మండల సభ్యత్వ, జనరల్ ఫండ్ క్యాంపెనింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధ్యయనం అధ్యాపనం, సామాజిక స్పృహ లక్ష్యాలతో హక్కులు బాధ్యతలు రెండు నేత్రాలుగా టీఎస్ యుటిఎఫ్ పనిచేస్తుందన్నారు. ఉపాధ్యాయుల యొక్క సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అక్రమ డిప్టేషన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుందని , ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ను పెంచడం కోసం ఉపాధ్యాయులు అహర్నిశలు కృషి చేయాలని వారన్నారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు సమ్మెకాలానికి సంబంధించిన జీతం చెల్లించాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 కింద జీతాలు చెల్లించాలని, ప్రమోషన్లలో పారదర్శకత పాటించాలని, ఉపాధ్యాయులకు రావలసి పెండింగ్ డీఏ ల ను సకాలంలో మంజూరు చేయాలని కోరారు.

గురువారం మండలంలోని కుర్మ పల్లి, వింజమూరు ,చింతపల్లి , వి.టి నగర్, కేజీబీవీ , పీకే మల్లేపల్లి, మోదుగుల మల్లేపల్లి సాయిరెడ్డిగూడెం , కిష్టరాంపల్లి, మోడల్ స్కూల్ మొదలైన పాఠశాలల్లో ఉపాధ్యాయులకు యుటిఎఫ్ సభ్యత్వం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు కాశిరెడ్డి కృష్ణారెడ్డి, కోట్ల యాదగిరి, మండల అధ్యక్షులు సిలువేరు నారాయణ, ప్రధాన కార్యదర్శి ముసుగు ఆనంద్ బాబు, జిల్లా నాయకులు గనిమల్ల శ్రీరాములు, నాంపల్లి మండల అధ్యక్షులు జింకల సత్యనారాయణ, కోశాధికారి ఇ.స్వామి,మరియు సీనియర్ నాయకులు బద్దెల కృష్ణయ్య, దొడ్డి నరసింహ్మా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

### మందమర్రి త్రిశక్తి అష్టలక్ష్మి కామాఖ్య దేవాలయం ఆధ్యాత్మిక తపస్సుతో పుణ్యమయం

**మందమర్రి,నేటి ప్రభాతా సూర్య. ప్రతినిధి జూలై 10.**





గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని మందమర్రి లోని శ్రీ శ్రీ త్రిశక్తి అష్టలక్ష్మి కామాఖ్య దేవాలయ ప్రాంగణం ఆధ్యాత్మిక తపస్సుతో ఉత్సవంగా మారింది. భక్తి శ్రద్ధలతో నిండిన ప్రత్యేక కార్యక్రమాలు గురువారం నాడు ఘనంగా నిర్వహించారు. ఉదయం 10:30 గంటలకు శ్రీ గురు మంత్ర పారాయణంతో వేడుకలు ప్రారంభమయ్యాయి. అనంతరం వేద మంత్రోచ్చారణల మధ్య శ్రీ వలభ మహా గణపతి పూజ, లలిత సహస్రనామ పారాయణం, వారాహి మరియు రాజశ్యామల హవనాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం 11:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:15 వరకు గురుపాదుకా అభిషేకం అర్చకుల పుణ్య హోమాల నడుమ శ్రద్ధగా నిర్వహించగా, అనంతరం పుష్పార్చన, తీర్థ ప్రసాద వితరణ, అన్నప్రసాదంతో భక్తులకు సమృద్ధిగా సేవలందించారు. సాయంత్రం 5:45 గంటలకు ప్రారంభమైన "శ్రీ గురు తత్వ విశిష్టత" అనే ఉపన్యాసం భక్తులను ఆధ్యాత్మికంగా అలరించింది. గురు మార్గం, జీవన మార్గదర్శకత గురించి లోతుగా వివరిం చారు. రాత్రి 7 గంటలకు లలిత సహస్రనామ పారాయణం, వేదగోష, చతుర్వేద పారాయణం, ఆశీర్వచనాలు, స్వస్తివచనాలతో కార్యక్రమాలు ముగిశాయి.

పర్వదినం సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి గురుపాద సేవలో పాల్గొని ఆధ్యాత్మిక ఆనందాన్ని పొం దారు. శాంతియుత వాతావరణంలో వేడుకలు సాగి, మందమర్రి ప్రాంతం ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రముగా మారింది.

## ప్రధానోపాధ్యాయుడిని విధుల నుండి తొలగించాలి

**మంచిర్యాల జిల్లానేటి ప్రభాతా సూర్య ప్రతినిధి. జులై 10:**



కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ వి ద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ...కోటపల్లిలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థినిల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న ఆశ్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయుడి పై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి సస్పెండ్ చేసి విధుల నుండి శాశ్వతంగా తొలగించాలని అన్నారు...జిల్లాలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థినిల పట్ల అసభ్య కరంగా ప్రవర్తిస్తున్న ఘటనలు జరగడం బాధాకరమని సదరు ప్రధానోపాధ్యాయుడు విద్యార్థినులతో అసభ్యకరంగా మాట్లాడడం వారిని తాకరాని చోట తాకడం లాంటి పనులు చేస్తూ విద్యార్థినిలను మానసికంగా శారీరకంగా ఇబ్బందులకు గురి చేయడం పట్ల తక్షణమే సదరు ఉపాధ్యాయుడు పై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి సస్పెండ్ చేసి విధుల నుండి శాశ్వతంగా తొలగించి ఇలాం టివి పునరావృతం కాకుండా ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధి కారులు మరియు పాలనాధికారి, ఐటీడీఏ పీవో స్పందించి బాలికల ఆశ్రమపాఠశాలలోమహిళా ప్రధానోపాధ్యా యురాలను నియమించాలని అన్నారు.

## ఈవీఎంల భద్రతే ప్రధాన కర్తవ్యం: రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్




**రంగారెడ్డి- నేటి ప్రభాత సూర్య :**

రాష్ట్రంలోని అన్ని జిల్లాలో నియోజకవర్గాల సంఖ్య పెరగనున్న నేపథ్యంలో ఈవీఎం భద్రతకు అదనపు భవ నాలను నిర్మించాలని రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డిని సూచించారు. రంగారెడ్డి జిల్లాలోని రాజేందర్ నగర్ ఈవీ ఎం గోడౌన్స్ నందు భద్రపరిచిన బ్యాలెట్ యూనిట్ లు, ఎన్నికల సామాగ్రిని గదులను రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సి. సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డితో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భాంగా సీఈఓ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వివరాల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలు సుకున్నారు. ఈవీఎంలు, బ్యాలెట్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పునర్వి భజనలో భాగంగా భవిష్యత్తులో జిల్లాలో నియోజకవర్గాల సంఖ్య పెరగనున్నందున ఈవీఎంలు భద్ర పరిచేందుకు అదనపు భవనం నిర్మించాలని ఈ సందర్భంగా సంబంధిత అధికారులు సీఈవో, కలెక్టర్ దృష్టికి తెచ్చారు. దీనికి స్పందించిన కలెక్టర్, త్వరలో కొత్త భవనం నిర్మించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేందర్ నగర్ ఆర్డీఓ వెంకట్ రెడ్డి, తహశీల్దార్, వేర్ హౌస్ ఇంచార్జీ బొమ్మ రాములు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జోవియల్ పాఠశాలలో ప్రత్యేక కరాటే శిక్షణ



**యాచారం -నేటి ప్రభాత సూర్య,**

జోవియల్ హై స్కూల్ యాచారంలో ప్రత్యేక కరటే,యోగ బాక్సింగ్ , స్పెషల్ నాంచాక్ శిక్షణ తరగతులు పాఠశాల ప్రిన్సిపల్ పల్లె భాను రేఖ కరస్పాండెంట్ పల్లె శ్రీధర్ బాబు గురువారం ప్రారంభించారు. షాటో ఖూడో కరాటే గ్రాండ్ మాస్టర్ మంకాల అశోక్ కుమార్ ప్రత్యేక శిక్షణ విద్యార్థులకు ఇస్తున్నారు. బాలికలకు పాఠశాల కరస్పాండెంట్ పల్లె శ్రీధర్ బాబు ఆత్మరక్షణ గురించి యాభై మంది విద్యార్థులకు నాంచాక్ సామాగ్రిని బహూకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పల్లె భాను, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బోయిని అనూష మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో మహిళలకు గీతా ప్రవచనం



**నేటి ప్రభాత సూర్య,**

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హాఫీజ్ పేట్ డివిజన్ శ్రీ లక్ష్మీ గణపతి దేవాల యము, హుడా కాలనీలో బీజేపీ హాఫీజ్ పేట్ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ బోయిని అనూష మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి అసెంబ్లీ బీజేపీ మహిళ మోర్చా సమక్షంలో గీతా పారాయణ ప్రవచనం మహిళలకు ఆషాడమాసం గోరింటాకు సంబరాలు ఘనంగా నిర్వహిం చారు. అలాగే వివిధ కళాకారులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర మహిళ మోర్చా అధ్యక్షురాలు డా. శిల్పా రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు%఑%శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ రవి కుమార్ యాదవ్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగవద్గీత! కొన్ని వేల సంవత్సరాల నుంచి లోకాన్ని ప్రభావితం చేస్తూ ఉంది. ప్రపంచం ఎంతగా మారినా, మనిషి జీవితం ఎంత మారినా... భగవద్గీత ఇప్పటికీ మనకి దారి చూపిస్తూనే ఉంది. పుట్టుక దగ్గర నుంచీ చావు దాకా, నాయకత్వం దగ్గర నుంచీ యుద్ధం దాకా ప్రతి రంగానికీ ఉపయోగపడుతోంది అన్నీ సందర్భంగా తెలియజేశారు. అలాగే గోరింటాకు సంబరాలు అంటే ఆషాడ మాసంలో మహిళలు తమ చేతులకు గోరింటాకు పెట్టుకుని జరుపుకునే సంబరాలు అని, ఇది ఒక సంప్రదాయ పండగలగా తెలంగాణలో జరుపుకుంటారని, మహిళలు గోరింటాకు పెట్టుకోవడం ద్వారా తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటారని, అంటువ్యాధులను దూరం చేసుకుంటారని, ఈ సంబరాలు ఆషాడ మాసంలో ప్రత్యేకంగా మహిళలు జరుపుకుంటారని, ఈ గోరింటాకు సంబరాల కార్యక్రమాన్ని మహిళలు ఇంత పెద్ద ఎత్తున జయప్రదం చేసినందుకు, వారిని నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వక్తలు మోహన్ రావు మహేశ్వర్ , వేముల వేణుగోపాల్ , మహిళా నాయకులు పద్మా, మేరీ , పార్వతి , నిర్మల , వినయ దేవాల్ , శ్రీనివాస్ యాదవ్ పవన్ , నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో గురు పౌర్ణమి వేడుకలు.. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**యాచారం -నేటి ప్రభాత సూర్య,**

శేరిలింగంపల్లి డివిజన్ లోని తారానగర్, రాజీవ్ గృహకల్ప, గచ్చిబౌలి డివిజన్ లోని నేతాజీనగర్ మరియు పలు కాలనీలలోని సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ వారి పిలుపు మేరకు శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదములను స్వీకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు వడ్డించారు. తెల్లవారు జాము నుండే సాయిబాబా దేవాలయానికి భక్తులు పోటేత్తారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఏది ఆశించకుండా గురువు తన శిష్యుడికి విద్యను నేర్పిస్తారు. దాంతో శిష్యుడు తన సర్వస్వం గురువుకే అంకితం చేస్తాడు. ఇదీ గురు శిష్యుల సంబంధం, ఏ రకమైన పేగుబంధం లేని పరమాత్మ సంబంధమని పేర్కొన్నారు. గురువులను ప్రతి విద్యార్థి గౌరవించుకునేందుకు కృషి చేయాలని, అప్పుడే సంస్కారవంతమైన విద్య లభిస్తుందని వివరించారు. విద్యార్థులు గురువు బాటలో నడిస్తే భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అందుకు నేందుకు వీలుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, వార్డ్ మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, నారాయణ, లక్ష్మణ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, బసవయ్య, మనోజ్, శ్రీనివాస్, కుమార్, మహేందర్, షఫీ మహిళలు చంద్రకళ, లక్ష్మి, కుమారి, సుధారాణి, గంగ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

TGTEL/25/A0784
నేటి ప్రభాత సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక


# 8వ రోజు "సుపరిపాలనలో తొలి అడుగు"

**- ఇంటింటి ప్రచారంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి**



నేటి ప్రభాత సూర్య

ప్రొద్దుటూరు నియోజక వర్గం నందు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పిలుపు మేరకు మున్సిపాలిటీ పరిధిలోని 37 వ వార్డు నందు "సుపరిపాలనలో తొలి అడుగు" ఇంటింటి ప్రచార కార్యక్రమం చేపట్టి సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందున్నాయా లేదా అని తెలుసుకుంటూ,గడప గడపకు వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని,అనంతరం ఏడాది కూటమి పాలనా విజయాలను ప్రజలకు వివరిస్తున్న తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి ,నాయకులు నంద్యాల ఆనంద్ భార్గవ్ రెడ్డి ,మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామి రెడ్డి ,తెదేపా పట్టణ అధ్యక్షుడు ఈవీ సుధాకర్ రెడ్డి ,వార్డు బూత్ ఇంచార్జీలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మాజీ కౌన్సిలర్ వద్ది బాలుడు,మార్తలరఘునాథ్ రెడ్డి,భోగా శివ కళ్యాణి,సుబ్బయ్య,చిట్టే వీరాంజనేయులు,వద్ది ఓబులేసు ,గుర్రం సుబ్బరాయుడు,పొట్టిపాటి రామకృష్ణ, వెంకట్రామి రెడ్డి,శ్రీనివాసుల రెడ్డి,ఈశ్వర్ రెడ్డి,ఉట్టి సుబ్బరాయుడు,కాటం శివ,భార్గవ్,చింతలపల్లి గుర్రప్ప, మద్దూరి నరసింహ,చిమ్ములు,అన్నం రాము, ఆంజనేయులు, బాబు,ప్రసన్న కుమార్,ఉట్టి సురేష్, గౌస్ పీర్,రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు గారు,జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బద్వేలు శ్రీనివాసుల రెడ్డి గారు,మాజీ తెదేపా పట్టణ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు గారు,టౌన్ బ్యాంక్ చైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి గారు,మున్సిపల్ కౌన్సిలర్లు,మాజీ కౌన్సిలర్లు,కూటమి నాయకులు, కార్యకర్తలు,నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

## పండుగలా మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ : తాటిగుట్ల శ్రీధర్ రెడ్డి



నేటి ప్రభాత సూర్య

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో హెడ్ మాస్టర్ రెడ్డయ్య అధ్యక్షతన జరిగిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ పండుగ వాతావరణంలా జరిగిందని మండల సీనియర్ టిడిపి నాయకుడు తాటిగుట్ల శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా శ్రీధర్ రెడ్డి, సుభాష్ రెడ్డి, విఆర్డిఎస్ సురేంద్రారెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు ఉపాధ్యాయులు బోదిస్తే మంచి ఫలితాలు రావని భావించిన ప్రభుత్వం తల్లి తండ్రుల భాగస్వామ్యం కూడ చేయడంతో మంచి ఫలితాలు సాధించవచ్చనే నెపంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. ఇలాంటి సమావేశాలు ఏర్పాటు చేయడం ద్వార క్రమ శిక్షణ, విద్యాప్రగతి పెంపొందించవచ్చని తెలిపారు. అనంతరం ఐఐఐటి కిఎంపికైన పాఠశాల విద్యార్థినిలు హఫ్సఅలిఫా, సుహాన ఖానం లకు శ్రీధర్ రెడ్డి, సుభాష్ రెడ్డి చెరో పదివేలు బహుమానం అందించారు. రాబోయే కాలంలో స్కూల్ అభివృద్ధికి సహకరిస్తానని పారిశ్రామికవేత్త సుభాష్ రెడ్డి తెలిపారు. ప్రస్తుతం స్కూల్‌కు ఒక తరగతికి టేబుల్స్ అందచేస్తానని తెలిపారు. సురేంద్రారెడ్డి మాట్లాడుతు షైనింగ్ స్టార్స్ అవార్డ్స్‌కు ఎంపికైన విద్యార్థినులను తోటి విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని రాణించాలని వారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ రాయ వెంకటరమణ, ఎస్సై నరసింహారెడ్డి, విశ్రాంతి ఉపాధ్యాయుడు శ్రీనివాసులు, రాంమోహనరెడ్డి, నాగ సుబ్బయ్య నాయుడు, వెంకటేష్ నాయుడు, తుమ్మలరమేష్,రామచంద్ర,స్కూల్ సిబ్బంది, పిల్లల తల్లి తండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## పండిన ఆహార పదార్థాలను వాడటం ఎంతో శ్రేయస్కారం




నేటి ప్రభాత సూర్య

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నందు, ప్రకృతి వ్యవసాయసిబ్బంది ద్వారా, ప్రకృతి వ్యవసాయఉత్పత్తులను స్టాల్ పెట్టి అమ్మడం జరిగింది. ఈ సందర్బంగా ప్రభుత్వవైద్యాధికార్లు డాక్టర్ దిలీఫ్ గుప్తా, డాక్టర్ ఫరిహీన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా పండిన కూరగాయలు, ఆకుకూరలు వాడటం వలన మన ఆరోగ్యం కాపాడు కోవచ్చునని, రసాయనిక పురుగు మందులు ఎరువులు వాడిన ఆహార పదార్థాలు తినడం వలన అనేక రోగాలు కొని తెచ్చుకొంటున్నామని, షుగర్, బి పి, అలాగే గర్భవతులకు పోషకాలు కలిగిన ఆహారం అందించవచ్చునని వివరించారు. ఈ కార్యక్రమం లో మార్కెటింగ్ మాస్టర్ ట్రైనర్ రవీంద్ర గౌడ్, మోడల్ మేకర్లు రామాంజనేయులు, వీర నాగయ్య, యూనిట్ ఇంచార్జ్ లు రాం మోహన్, ఆంజనేయులు, ఐ సి ఆర్ పి లు, గురులక్ష్మి, లక్ష్మి, సుమలత, రత్నమ్మ, కొండమ్మ, నిర్మల, రామచంద్ర, శివరాం, వీర నాగయ్య పాల్గొన్నారు.

# విద్యాశాఖ ఎలా అనుమతులు ఇచ్చింది...?

- **అందులో ప్రైవేటు హైస్కూల్ ఏర్పాటుకు విద్యాశాఖ అనుమతి ఇచ్చిందా...?**
- **ఇప్పటికే భవన నిర్మాణం పై కేసు నమోదు**
- **కోర్టులో దాఖలు చేసిన మున్సిపల్ అధికారులు...**
- **నోరు మెదపని విద్యాశాఖ అధికారులు**
- **మున్సిపాలిటీ ఆక్యుపెన్సి సర్టిఫికెట్ ఇవ్వకుండానే ఫైట్ పర్మిషన్లు నో....**

నేటి ప్రభాత సూర్య

భవన అనుమతి జీప్లె-3... అయితే ఈ భవనంలో ఓ ప్రైవేటు హైస్కూల్ నిర్మాణానికి విద్యాశాఖ అనుమతులు ఇచ్చిందా లేదా...? ఇవ్వకుండా ఉంటే పాఠశాల ప్రారంభించిన ఎందుకు చర్యలు తీసుకోలేదు...? ఇచ్చి ఉంటే మున్సిపాలిటీ ఆక్యుమెంట్స్ సర్టిఫికెట్ ఇవ్వకుండా , ఇప్పటికే మున్సిపల్ అధికారులు కేసు నమోదు చేసి , కోర్టులో దాఖలు చేసిన భవనానికి విద్యాశాఖ అనుమతులు ఎలా ఇచ్చింది...? ఇలా ఎన్నో ప్రశ్నలు ఉన్నాయి... ఏకంగా మున్సిపల్ స్థలాన్ని పాఠశాల వాహనాలకు పార్కింగ్ స్థలంగా ఉపయోగిస్తుంటే అడ్డుకున్నామని టౌన్ ప్లానింగ్ అధికారులు చెబుతున్న మాటలు ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి... ఇదేంటి ఎక్కడ ఈ హై స్కూల్ అనుకుంటున్నారా.. ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని బొల్లవరం ప్రాంతంలోఇటీవలప్రారంభించినగీతాంజలి హై స్కూల్...

వివరాల్లోకి వెళితే... ఈ భవనానికి భవన యజమాని జీ ప్లస్ బి3 గృహాలకు అనుమతులు తీసుకున్నారు. అయితే ఇందులో కమర్షియల్ గా నిర్మాణం చేసి ఈ భవనాల్లో గీతాంజలి హై స్కూల్ ను ఇటీవల ప్రారంభించారు. మెడినోవా ఆస్పత్రి పక్కనే ఉన్న ఈ హైస్కూల్ను బొల్లవరంలోని గృహానికి తీసుకున్న భవనంలో ఏర్పాటు చేయడంతో ఆ భవనానికి పార్కింగ్ స్థలం లేదు. మరి పాఠశాలకు వివిధ ప్రాంతాల నుంచి వాహనాల్లో విద్యార్థులను తీసుకొచ్చి న తర్వాత ఆ వాహనాలను పార్కింగ్ చేసుకునేందుకు పాఠశాల సమీపంలో ఉన్న మున్సిపల్ స్థలాన్ని వినియోగించుకుంటున్నారు.. ఇప్పటికే టౌన్ ప్లానింగ్ అధికారులు అక్కడ వాహనాలు పెట్టకూడదని తీయించి వేసినామని , అయితే పాఠశాల నిర్వాహకులు తిరిగి పాఠశాల వాహనాలను మున్సిపల్ స్థలంలోనే పార్కింగ్ చేస్తున్నారని చెప్పడం కోసం మెరుపు... ఎందుకంటే ఓ ప్రైవేటు పాఠశాల యజమానులు మున్సిపల్ స్థలాన్ని అనుమతులు లేకుండా వినియోగిస్తుండడం తెలిసి కూడా అధికారులు చెప్పాం... చేశాం... అన్న చందంగా వ్యవహరిస్తుండడం చూస్తుంటే పాఠశాల యజమానులతో ఎంత సఖ్యత ఉన్నారో అర్థమవుతోంది.



**భవన నిర్మాణ సమయంలో అధికారులు ఏం చేస్తున్నట్లు...**

గృహాలకు అనుమతి తీసుకొని పాఠశాల ఏర్పాటుకు నిర్మాణం చేస్తుంటే అధికారులు ఎందుకు అడ్డుకోలేకపోయారు అన్నది ప్రశ్నార్థకంగా మారింది . మూడు నోటీసులు ఇచ్చి టౌన్ ప్లానింగ్ అధికారులు మమ అనిపించారట. పైగా ఈ భవనం నిర్మాణం పూర్తి అయ్యాక సెట్ బాక్స్ లేవని గుర్తించిన టౌన్ ప్లానింగ్ అధికారులు మూడు నోటీసులు ఇచ్చిన భవన యజమాని స్పందించలేదట... మరి అధికారులకు ఉన్న అధికారాలను వినియోగించి ఎందుకు భవన నిర్మాణ సమయంలోనే పనులు ఆపలేదు అన్నది ఆ శాఖ అధికారులకే తెలియాలి... ప్రస్తుతం ఈ భవనానికి ఆక్యుఫెన్సీ సర్టిఫికెట్ లేదు... ఈ సర్టిఫికెట్ లేకుండా ఫైర్ సర్టిఫికెట్ ఫైల్ శాఖ ఇవ్వదు... ఈ భవన యజమానిపై మున్సిపల్ అధికారులు కేసు నమోదు చేశారు.

**మరి ఇలాంటి భవనానికి విద్యాశాఖ ఎలా అనుమతులు ఇచ్చింది...?**

గృహాలకు అనుమతి తీసుకొని ఏకంగా పాఠశాలను ప్రారంభించిన ఈ భవనానికి విద్యాశాఖ ఎలా అనుమతులు ఇచ్చింది అన్నది ప్రశ్నార్థకంగా మారింది... అనుమతులు ఇవ్వకుండా పాఠశాలను ప్రారంభించి ఉంటే మరి అప్పుడైనా ఎందుకు చర్యలు తీసుకోలేదన్నది విద్యాశాఖ అధికారులు చెప్పాల్సిన అవసరం ఉంది... ఎవరికి వారు చేతులు తడుపుకొని , జేబులు నింపుకొని అక్రమ పద్ధతుల్లో నిర్మాణాలు చేస్తున్న వారికి వత్తాసు పలుకుతూ వ్యవహరిస్తున్న తీరుపై ప్రభుత్వం , జిల్లా కలెక్టర్ , అవినీతి నిరోధక శాఖ అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు...

**ఈ విషయంపై టౌన్ ప్లానింగ్ అధికారిని వివరణ కోరగా...**

జీ ప్లస్ -3 గృహానికి భవన యజమాని అనుమతులు తీసుకున్నారని , అయితే నిర్మాణ సమయంలో నిబంధనలు పాటించ లేదని , మూడు నోటీసులు ఇచ్చిన స్పందించకపోవడంతో , సెట్ బాక్స్ లేకపోవడంతో , భవన యజమాని పై కేసు నమోదు చేశామని చెప్పారు. ఇప్పటికే కోర్టులో కూడా ఫిల్ దాఖలు చేశామని ఆగస్టులో హియరింగ్ ఉందని చెప్పారు. మున్సిపల్ స్థలంలో ఈ పాఠశాల నిర్వాహకులు పాఠశాల వాహనాలను పెడుతుంటే ఇప్పటికే రెండు మూడు సార్లు అడ్డుకున్నామని , అయినా మరల పెడుతున్నారని చెప్పారు... ఈ పాఠశాల భవనానికి మూడు రెట్లు పన్ను , మూడు రెట్లు కరెంట్ బిల్లులు వెయ్యాలని కూడా ఆయా శాఖలకు లేఖలు రాసినట్లు పేర్కొన్నారు... మరి విద్యాశాఖ ఎలా అనుమతించిందో తమకు తెలియదని చెప్పారు...

## పోలీస్ సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

నేటి ప్రభాత సూర్య

నిరంతరం విధి నిర్వహణలో ఉండే పోలీస్ సిబ్బంది తమ ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, క్రమం తప్పక వైద్య పరీక్షలు చేయించుంటూ తగిన వైద్య చికిత్స తీసుకుని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించాలని ప్రొద్దుటూరు డి.ఎస్.పి పూతి భావన పేర్కొన్నారు. గురువారం ప్రొద్దుటూరు పట్టణంలోని శ్రీ శ్రీ హోలిస్టిక్ హాస్పిటల్‌లో పోలీస్ అధికారులు, సిబ్బందికి ఏర్పాటు చేసిన వైద్య పరీక్షల శిబిరాన్ని ప్రొద్దుటూరు డి.ఎస్.పి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర డి.జి. పి హరీష్ కుమార్ గుప్తా , వారి ఉత్తర్వుల మేరకు, కడప జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పర్యవేక్షణలో పోలీసు సిబ్బందికి 10వ తేది నుండి 25వ తేది వరకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, మైదుకూరు పోలీస్ సబ్ డివిజన్ లకు సంబంధించిన సిబ్బందికి ప్రొద్దుటూరు టౌన్ గాంధీ రోడ్డులోని హోలిస్టిక్ హాస్పిటల్ యందు, వివిధ పరీక్షలు చేస్తారని , సంబంధిత స్పెషలిస్ట్ ల పర్యవేక్షణలో వైద్య పరీక్షలు చేసి తగు సూచనలు ఇవ్వడం జరుగుతుందన్నారు. పోలీసు కుటుంబాల సంక్షేమం పట్ల చొరవ తీసుకొని పోలీసు సిబ్బందికి ఉచిత వైద్య పరీక్షల చేపట్టిన వై.యస్.ఆర్ కడప జిల్లా కి ప్రొద్దుటూరు పోలీస్ సబ్ డివిజన్ పోలీస్ కుటుంబాల తరపున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపు తున్నామని ప్రొద్దుటూరు డి.ఎస్.పి తెలిపారు.



## 13న పాలకొండ్రాయుడు సంస్మరణ సభ

నేటి ప్రభాత సూర్య

ఈనెల 13వ తేదీ అనగా ఆదివారం స్థానిక ఎంసిఆర్ కళ్యాణ మండపంలో పేదల పెన్నిధి నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యే ఒకసారి రాజంపేట ఎంపీగా గెలిచి ప్రజల గుండెల్లో ఆపద్బాంధవుడుగా నిలి చిన సుగవాసి పాలకొండ రాయుడు సంస్మరణ సభ నిర్వహిస్తున్నట్లు తెలు గుదేశం పార్టీ నాయకులు ఆయన అభిమానులు తెలియజేశారు. ఈ సమావేశానికి ఆ యన కుమారుడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి మాజీ టీటీడీ పాలక మండలి సభ్యులు హాజరవు తారని కావున మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు సుగవాసి అభిమానులు హాజరై ఈ సభను విజయవంతం చేయాలని పలువురు కోరారు.

# పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలి

**- వల్లూరు ఏపీ మోడల్ స్కూల్ మెగా పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశానికి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు**

నేటి ప్రభాత సూర్య

పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులకు ఉందని.. అదే లక్ష్యంగా పేరెంట్, టీచర్ల సమావేశాలను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రధాన్యతతో నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తెలిపారు. గురువారం వల్లూరు ఏపీ మోడల్ స్కూల్ లో నిర్వహించిన మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశానికి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డిలు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ డా శ్రీధర్ చేరుకూరి మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని.. రాష్ట్ర ప్రభుత్వం అనేక సంస్కరణలు ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ అనే బృహత్తర కార్యక్రమం పిల్లల భవిష్యత్తును ఉన్నత స్థాయిలో నిలబెట్టేందుకు దోహదపడతాయన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్య అనేది ప్రతి ఒక్కరికి సమాన స్థాయిలో అందించాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు చేపట్టి విద్యార్థి గురించి సూక్ష్మ స్థాయిలో ఆలోచించి మంచి స్కూల్ వాతావరణం, మౌలిక వసతులలలో సమూల మార్పులు తీసుకొచ్చారన్నారు. పేరెంట్స్ టీచర్స్ మీట్ లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ముఖ్య భూమిక పోషించాలన్నారు.

కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ.. సమాజంలో ఉన్నత స్థానాల్లో ఉన్న వ్యక్తుల పూర్వపరాలను పరిశీలిస్తే.. వారి విద్యాభ్యాసం సాగించిందంతా ప్రభుత్వ పాఠశాలల్లోనే అన్న



విషయాన్ని గుర్తు చేశారు. తల్లిదండ్రులు విద్యార్థులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. డ్రగ్స్ పై ఉక్కు పాదం మోపాలన్నారు. నేటి సమాజంలో పిల్లలు ఫోన్ వాడకం ఎక్కువైందని తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల నిఘా ఉంచాలన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు సమగ్ర పురోగతి కార్డులను అందించారు. తల్లికి వందనం కాంపిటీషన్లలో బెస్ట్ పర్ఫామెన్స్ చేసిన విద్యార్థులకు ప్రశంసలు అందజేశారు. విద్యార్థులు అమ్మ పేరు మీద మొక్కలు నాటడం జరిగింది. విద్యార్థులు తల్లికి పాదాభివందనం చేశారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, డిఈఓ శంషుద్దీన్, పిటిఎం స్పెషల్ ఆఫీసర్ కృష్ణ కిషోర్, ఎంఈఓలు అల్లెమ్మ, విజయా రెడ్డి ఎంపీడీవో రఘురాం, ఎమ్మార్వో శ్రీవాణి, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సురేష్ బాబు, ఎస్ఎంసి చైర్మన్ శ్రీనివాసుల రెడ్డి, స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం మండల వనరుల (ఎం ఈ కార్యాలయానికి తాళం

ఇబ్రహీంపట్నం- నేటి ప్రభాత సూర్య, జోన్ ఇన్చార్జ్

ఇబ్రహీంపట్నంలో మధ్యాహ్న భోజన కార్మికుల 9,10 తరగతుల గుడ్ల పెండింగ్ బిల్లులు 10 నెలల నుండి ఇవ్వని ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని మధ్యాహ్న భోజన రాష్ట్ర అధ్యక్షులు యెలామోని స్వప్న అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇబ్రహీంపట్నం మధ్యాహ్న భోజనం కార్మికులకు 9,10 తరగతుల గుడ్ల బిల్లులు 10 నెలల పెండింగ్ లో ఉన్నటువంటి బిల్లులు ఇవ్వాలని సంవత్సరం నుండి కార్మికులు మండల ఎం ఈ ఓ కార్యాలయం, ఎస్ టి ఓ , కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరిగి తిరిగి యాష్టకుని ఇబ్రహీంపట్నం ఎంఈఓఆఫీసుకు తాళం వేయడం జరిగిందన్నారు. 10 స్కూల్‌లో మధ్యన భోజన కార్మికులు మా బిల్లులు వచ్చేంతవరకు మేము తాళం తీయమని, తాళం వేసి నిరసన వ్యక్తం చేసిన మధ్యాహ్న భోజన కార్మికులు. ఈ కార్యక్రమంలో సిఐటియు మున్సిపల్ కన్వీనర్ సిహెచ్ ఎల్లేశా, ఎస్ ఎఫ్ ఐ విద్యార్థి సంఘం నాయకులు తరంగ్, బి ఆర్ ఎస్ విద్యార్థి విభాగ అధ్యక్షులు నిట్టు జగదీష్, మధ్యాహ్న భోజన కార్మికులు, భీమమ్మ, మంజుల,కల్పన,మార్తా జయమ్మ,సుక్కమ్మ,తదితరులు పాల్గొన్నారు.



నేటి ప్రభాత సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784

# క్రీడారంగం



## భారత షాట్‌పుట్ క్రీడాకారిణి జాస్మిన్ కౌర్‌పై సస్పెన్షన్

భారత ప్రముఖ షాట్‌పుట్ క్రీడాకారిణి జాస్మిన్ కౌర్ డోపింగ్ పరీక్షలో విఫలం కావడంతో జాతీయ డోపింగ్ నిరోధక సంస్థ ఆమెను తాత్కాలికంగా సస్పెండ్ చేసింది. నాడ్ విడుదల చేసిన సస్పెండ్ చేయబడిన క్రీడాకారుల జాబితాలో జాస్మిన్ కౌర్ పేరు కూడా ఉంది. 22 ఏళ్ల జాస్మిన్ కౌర్.. ఈ ఏడాది డెహ్రాడూన్‌లో జరిగిన క్రీడల్లో 15.97 మీటర్ల వ్యక్తిగత అత్యుత్తమ త్రోతో బంగారు పతకం సాధించింది. పంజాబ్‌కు చెందిన ఈ క్రీడాకారిణి గత ఏడాది జరిగిన విశ్వవిద్యాలయాల మధ్య పోటీలలో 14.75 మీటర్లు త్రో చేసి రెండో స్థానంలో నిలిచింది. ఆమెకు దగ్గు మందులలో సాధారణంగా కనిపించే టెర్బుటాలినే అనే ఉత్ప్రేరకం డోపింగ్ పరీక్షలో కనుగొనబడింది. ఇదిలా ఉండగా.. 20 ఏళ్ల లోపు ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో రజత పతకం సాధించిన రెజ్లర్ నితికపై 4 సంవత్సరాల నిషేధం విధించబడింది. ఈ నిషేధం గత ఏడాది మే 28 నుంచి అమల్లోకి వచ్చింది.

## చరిత్ర సృష్టించిన భారత మహిళల జట్టు



### ఇంగ్లాండ్‌పై టీమ్ఇండియా గ్రాండ్ విక్టరీ

భారత మహిళల జట్టు చరిత్ర సృష్టించింది. ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్‌లో మరో మ్యాచ్ మిగిలుండగానే 3- 1 తేడాతో నెగ్గింది. ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా నాలుగో మ్యాచ్‌లో ఇంగ్లాండ్‌పై 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఇంగ్లాండ్ నిర్దేశించిన 127 పరుగుల లక్ష్యాన్ని 17 ఓవర్లలోనే నాలుగు వికెట్లు కోల్పోయి ఛేదించింది. స్మృతి మంధాన (32 పరుగులు), షఫాలీ వర్మ (31 పరుగులు), రోడ్రిగ్స్ (24 పరుగులులి), హర్మన్‌ప్రీత్ కౌర్ (26 పరుగులు) రాణించారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 126 పరుగులు చేసింది. భారత బౌలర్ల దెబ్బకు ఇంగ్లాండ్ విలవిల్లాడింది. సోఫియా డంక్లీ (22 పరుగులు) టాప్ స్కోరర్. భారత బౌలర్లలో రాధా యాదవ్ 2, శ్రీ చరణి 2, అమన్‌జోత్ కౌర్, దీప్తి శర్మ ఒక్కో వికెట్ తీశారు. కాగా, ఇరుజట్ల మధ్య ఐదో మ్యాచ్ జూలై 12న జరగనుంది. ఈ మ్యాచ్‌కు ఎడ్జ్‌బాస్టన్ వేదిక కానుంది.







## సారాతో సందడి చేసిన శుభమన్

భారత మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్ తన యువీక్యాన్ ఫౌండేషన్ కోసం జులై 8, 2025న లండన్‌లో ఒక ఛారిటీ డిన్నర్‌ను ఏర్పాటు చేశాడు. ఈ విందులో క్రికెట్ ప్రపంచంలోని అనేక మంది ప్రముఖులు పాల్గొన్నారు. క్యాన్సర్ పట్ల అవగాహన కల్పించడానికి, చికిత్స కోసం నిధులు సేకరించడానికి ఈ డిన్నర్ నిర్వహించారు. ఈ విందుకు భారత టెస్ట్ జట్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తన టీమ్ మొత్తంతో కలిసి వచ్చాడు.ఈ నేపథ్యంలో శుభమన్ గిల్ ఒక ఫోటో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఈ ఫోటోలో సచిన్ టెండూల్కర్ కుమార్తె సారా టెండూల్కర్ గిల్‌తో కలిసి కనిపించడం మళ్ళీ చర్చకు దారితీసింది.క్యాన్సర్ మహమ్మారిని జయించిన తర్వాత యువరాజ్‌సింగ్ 2011లో యువీక్యాన్ ఫౌండేషన్‌ను స్థాపించాడు.ఈ ఫౌండేషన్ క్యాన్సర్ గురించి అవగాహన కల్పించడానికి, ముందుగానే గుర్తించడాన్ని ప్రోత్సహించడానికి, రోగులకు ఆర్థిక సహాయం అందించేందుకు పనిచేస్తుంది. దానిలో భాగంగానే లండన్‌లో జరిగిన ఈఛారిటీ డిన్నర్ లక్ష్యం ఫౌండేషన్ కోసం నిధులను సేకరించడం. ఇప్పుడు ఈ కార్యక్రమంలో శుభ్‌మన్‌గిల్, సారా టెండూల్కర్ కనిపించిన ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఫోటోలో శుభ్‌మన్ నవ్వుతూ కనిపించాడు. సారా టెండూల్కర్ అతని ముందు కూర్చుని ఉంది. అయితే, ఈ ఫోటో గిల్ తన జట్టుతో విందుకు వచ్చినప్పుడు, సారా అప్పటికే అక్కడ ఉన్నప్పుడు తీసినది అని చెబుతున్నారు. సారా టెండూల్కర్ ఈ ప్రోగ్రాం ఫోటోను తన సోషల్ మీడియా అకౌంట్లో షేర్ చేసింది. అందులో ఆమె తన ఫ్రెండ్స్?తో కనిపించింది.శుభ్‌మన్ గిల్ పేరు మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ కుమార్తె సారా టెండూల్కర్‌తో చాలాసార్లు వినిపించింది. ఒకానొక సమయంలో వీరిద్దరి మధ్య ప్రేమ సంబంధం ఉన్నట్లు వదంతులు ప్రచారంలోకి వచ్చాయి. దీనికి బలం చేకూర్చేలా ఇద్దరూ గతంలో సోషల్ మీడియాలో ఒకరినొకరు ఫాలో అయ్యేవారు. అలాగే, పరస్పరం పోస్ట్‌లకు లైక్ చేయడం, కామెంట్ చేయడం కూడా జరిగేది. కానీ ఆ తర్వాత ఒకరినొకరు అన్‌ఫాలో చేసుకోవడం ద్వారా వదంతులకు తెర దించారు. అయితే, శుభ్‌మన్, సారా ఈ వదంతుల గురించి ఇప్పటివరకు బహిరంగంగా నోరు విప్పలేదు.

నేటి ప్రభాత సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784

# సినిమా

## బాహుబలి విడుదలై పదేళ్లు పూర్తి

### రాజాసాబ్‌లో ప్రభాస్ వింటేజ్ లుక్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన క్లాసిక్ మూవీ 'బాహుబలి' మొదటి భాగం విడుదలై పది సంవత్సరాలు పూర్తయింది. ఈ సందర్భంగా అభిమానులే కాకుండా, చిత్ర బృందమంతా పాత జ్ఞాపకాల్లోకి వెళ్ళిపోయారు. అదే సమయంలో ప్రభాస్ మరోసారి వార్తల్లోకి ఎక్కాడు. అది కూడా ఈసారి తన స్టైలిష్ లుక్ తో. ప్రస్తుతం ప్రభాస్, డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ 'ది రాజా సాబ్' షూటింగ్ లో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ సినిమాతో మొదటి నుంచి సంబంధం ఉన్న మాస్ ప్రొడ్యూసర్ ఎస్.కె.ఎన్ తాజాగా సెట్స్ నుంచి ఓ ఫోటోను షేర్ చేయగా, అది సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ ఫోటోలో ప్రభాస్ కనిపించిన విధానం అభిమానుల మన్ననలు పొందుతోంది. స్టైలిష్ గా ఓ వింటేజ్ లుక్‌లో – ఓపెన్ షర్ట్, కూల్ గ్లాసెస్, లైట్ బీట్ క్రాఫ్ట్ లుక్ లో కనిపించిన ప్రభాస్ యూత్‌ఫుల్ ఎనర్జీకి ప్రతీకగా నిలిచాడు. చాలాకాలం తర్వాత ప్రభాస్‌ను ఇలాంటి మాస్ క్లాస్ లుక్‌లో చూసిన అభిమానులు తెగ సంబరపడిపోతున్నారు. ఇదే సందర్భంగా ఎస్‌కెఎస్ చేసిన వ్యాఖ్యలు కూడా ఫ్యాన్స్‌ను ఉత్సాహపరిచాయి. 'ఇది కేవలం ఓ బర్త్‌డే మూమెంట్ మాత్రమే కాదు, రాబోయే విజయం కోసం మొదటి సూచన కూడా..! ప్రస్తుతం జరుగుతున్న షూటింగ్ సన్నివేశాలు మెస్మరైజ్ చేస్తాయనడం గ్యారంటీ' అంటూ తెలిపాడు. బాహుబలి పదేళ్లు పూర్తి చేసుకున్న స్పెషల్ రోజున ఇలా ప్రభాస్ నుంచి వచ్చిన తాజా లుక్ అభిమానులకు డబుల్ ట్రీట్ ఇచ్చిందని చెప్పొచ్చు.







## పూజను వెన్నాడుతున్న డిజాస్టర్స్

### ధనుష్ మూవీలో హీరోయిన్ ఛాన్స్ మిస్

ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా వెలుగు వెలిగిన అందాల ముద్దుగుమ్మ పూజా హెగ్డే. దక్షిణాదిలోనే కాకుండా బాలీవుడ్‌లో కూడా ఈ అమ్మడు అదరగొట్టింది. ఇండస్ట్రీలో అత్యధిక రెమ్యునరేషన్ అందుకొనే హీరోయిన్లలో ఒకరిగా నిలిచిన ఈ ముద్దుగుమ్మ తన అందం, అభినయంతో ఎంతగానో మెప్పించింది. అరవింద సమేత వీర రాఘవ, మహర్షి, గద్దలకొండ గణేష్, హౌస్‌ఫుల్ 4,అల వైకుంఠపురంలో, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్ సినిమాలతో వరుస సక్సెస్ సాధించిన పూజా హెగ్డే ఆ తర్వాత మాత్రం హిట్ కోసం ఎంతో ఎదురు చూసింది. రాధే శ్యామ్ , బీస్ట్, ఆచార్య, సర్కస్, కిసి కా భాయ్, కిసి కీ జాన్, దేవా, రెట్రో సినిమాలు వరుసుగా ఫ్లాప్ అయ్యాయి. ఇటీ–వల వచ్చిన రెట్రో చిత్రంలో డీ గ్లామరైజ్డ్ పాత్ర పోషించగా, దీనిపై కూడా ఎన్నో ఆశలు పెట్టుకుంది. కాని అది కూడా అభిమానులకు నిరాశను మిగిల్చింది. తాజాగా ఆమెకు దక్కాల్సిన ఓ క్రేజీ కోలీవుడ్ ఆఫర్ మిస్ అయినట్టు తెలుస్తుంది. కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ హీరోగా, విగ్నేష్ రాజా దర్శకత్వంలో తెరకెక్కనున్న సినిమాలో పూజా హెగ్డేను హీరోయిన్‌గా తీసుకునే యోచనలో ఉండగా, చివరికి ఆమె స్థానంలో మలయాళ బ్యూటీ మమితా బైజును ఫైనల్ చేశారని వార్తలు వినిపిస్తున్నాయి. మమితా బైజు, 'ప్రేమలు' సినిమా ద్వారా ఫుల్ క్రేజ్ తెచ్చుకుంది. తాజాగా దళపతి విజయ్, సూర్య వంటి టాప్ హీరోల ప్రాజెక్టుల్లో అవకాశాలు దక్కించుకుంటూ, దక్షిణాది చిత్ర పరిశ్రమలో దూసుకుపోతుంది. ఇప్పుడు ధనుష్ సినిమా అవకాశం దక్కడంతో ఆమె కెరీర్ దూసుకుపోయే ఛాన్స్‌లు ఎక్కువగా కనిపిస్తున్నాయి.ఇదే సమయంలో పూజా హెగ్డే నటించిన చిత్రాలు వరుసగా ఫ్లాప్ అవ్వడంతో మార్కెట్‌లో కొంత వెనుకబడినట్లు తెలుస్తోంది. అయితే ఇది తాత్కాలికమేనని, ఆమె బౌన్స్ బ్యాక్ అయ్యే అవకాశాలున్నాయని అభిమానులు నమ్ముతున్నారు.అయితే ఈ ఒక్క సినిమా మిస్ అయినా,పూజా చేతిలో ప్రస్తుతం రజనీకాంత్, విజయ్, రాఘవ లారెన్స్ లాంటి స్టార్ హీరోలతో భారీ ప్రాజెక్టులు చేస్తుంది. ప్రస్తుతం షూటింగ్‌లతో బిజీగా ఉన్న పూజా, త్వరలోనే మళ్లీ ఫాంలోకి వస్తారని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## 'కొత్తపల్లిలో ఒకప్పుడు' ట్రైలర్ విడుదల

'కేరాఫ్ కంచరపాలెం', 'ఉమా మహేశ్వర ఉగ్రరూపస్య' బాంటి విజయవంతమైన చిత్రాలతో ప్రేక్షకుల్ని మెప్పించిన నిర్మాత ప్రవీణ పరుచూరి.. ఇప్పుడు 'కొత్తపల్లిలో ఒకప్పుడు' అనే సినిమాతో, దర్శకురాలిగా, పరిచయం అవుతున్నారు. రవీంద్ర విజయ్ ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రానికి రానా నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ సినిమా జులై 18న ఇది విడుదల కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా చిత్రబృందం –ట్రైలర్ విడుదల చేసింది. ఇది ఊహించని ట్విస్ట్ లతో.. నాన్ స్టాప్ కామెడితో ఆకట్టుకుంది. ఇందులో రామకృష్ణ అనే యువకుడు ఒక చిన్న పట్టణంలో డ్యాన్స్ స్టూడియో నడుపుతుంటాడు. అతను సావిత్రిని ప్రేమిస్తుంటాడు, ఆమె కూడా అతని భావాలకు స్పందిస్తున్నట్లు– కనిపిస్తుంది. ఓ రోజు సావిత్రి అతన్ని గడ్డివాము వద్ద కలవమని అడుగుతుంది. ఆనందంగా వెళ్లిన రామకృష్ణ జీవితంలో అప్పటి నుంచి భారీ మలుపు తిరుగుతుంది. ఇది కేవలం ప్రేమకథ మాత్రమే కాకుండా, ఒక అనూహ్యమైన మిస్టరీ, దైవిక సంబంధాల నడుమ నడిచే కథ గా మారుతుంది. ఇక మనోజ్ చంద్ర, మోనికా ప్రధాన పాత్రల్లో నటిస్తూ తమ పాత్రలకు స్వచ్ఛమైన అమాయకత్వాన్ని తీసుకొచ్చారు. రవీంద్ర విజయ్ కూడా తన పాత్ర ద్వారా బలమైన ప్రభావాన్ని చూపిస్తున్నారు. మొత్తానికి 'కొత్తపల్లిలో ఒకప్పుడు' ట్రైలర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించడంలో సఫలమైంది. ఈ సినిమా జులై 18 న విడుదలకు సిద్ధమవుతుంది. రొటీన్ ప్రేమ కథలకు భిన్నంగా మలచిన ఈ గ్రామీణ డ్రామా ప్రేక్షకులకు ఓ కొత్త అనుభూతిని ఇచ్చే అవకాశం ఉంది.




Printed Published and owned by Polagoni Rajesh, Printed at Smilys Online, Ranga Reddy (Dist), Telangana 501510. at H.No 4-136/12, Journalist colony, Turkayamjal, Ranga Reddy District, Telangana-501510. Editor: Polagoni Rajesh, epaper. www.prabhatha suryaa.com. Email. Prabhatasurya838 @gmail.com. PRGI REG NO.TGTEL/25/A0784.